# ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట







పెద్దపల్లి మార్చి 07 (వుదయం ప్రతినిధి)

ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని పెద్దపల్లి శాసనసభ్యులు .చింతకుంట విజయరమణ రావు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 10 లక్షల రూపాయలతో మున్సిపల్ వారు కొనుగోలు చేసిన మూడు ట్రాక్టర్ ట్రాలీలను ప్రారంభించి అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ₹ 40 లక్షల రూపాయలతో 26 మంది వికలాంగులకు TVS జుపిటర్ స్కూటీలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ సృష్టికి మూలం అమ్మ అని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా పని చేస్తున్నారని మహిళలను అన్ని రంగాల్లో రాణించడం జరుగుతుందని ప్రతి మహిళను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అందుకు మహిళలకు అన్ని రంగాల్లో ముందుండి వారి ప్రతిభను గుర్తించి వారికి అవకాశాలను కల్పించడం జరుగుతుందని రాజకీయాల్లోనూ ప్రభుత్వపరంగా ఐపీఎస్ ఐఏఎస్ అధికారులుగా రాణిస్తున్నారని అన్నారు. మెప్మా సోదరీమణులకు ఈ సందర్భంగా మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని అన్నారు అనంతరం పెద్దపెల్లి మున్సిపల్ తరఫున పది లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన మూడు ట్రాక్టర్ ట్రాలీలను ప్రారంభించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నుగిళ్ళ మల్లన్న, వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్, మున్సిపల్ కమిషనర్ మరియు కౌన్సిలర్లు మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కూర మల్ల రెడ్డి,జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణు గోపాల్, మున్సిపల్ అధికారులు, మెప్మా మహిళలు మరియు మున్సిపల్ కౌన్సిలర్, మరియు సర్పంచ్ లు అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు రూ. 21.04 కోట్ల నిధులు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, మార్చి 07 (వుదయం ప్రతినిధి)

జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీలకు 21 కోట్ల నాలుగు లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న 13 గ్రామీణ మండలాల పరిధిలో ఉన్న గ్రామాలకు 202324, 202425 సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు 13 జనవరి 2026, 17 ఫిబ్రవరి 2026, 26 ఫిబ్రవరి 2026 తేదీలలో మూడు విడతల్లో మొత్తం ఇప్పటి వరకు దాదాపు 21 కోట్ల 4 లక్షల రూపాయలు విడుదల కావడం జరిగిందని, ఇందులో అన్ టైడ్ గ్రాంట్ 5 కోట్ల 73 లక్షలు, టైడ్ గ్రాండ్ 15 కోట్ల 31 లక్షలు ఉన్నాయని తెలిపారు.అన్ టైడ్ గ్రాంట్ నిధులతో సంబంధిత కరెంట్ బిల్లుల చెల్లింపు, జీతాల చెల్లింపు, ఇతర కార్యాలయ ఖర్చులు ఉంటాయని, టైడ్ గ్రాంట్ నిధులతో అభివృద్ధి పనులకు సంబంధించి వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి మార్చి 07 (వుదయం ప్రతినిధి)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 100 రోజుల కార్యక్రమం లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో స్పెషలిస్ట్ ఆరోగ్య సేవలు రోజు ఒక ఆరోగ్య కేంద్రములో నిర్వహించు చున్నాము అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ గారు అన్నారు. ఇందులోగైనకాలజీ, పీడియాట్రీక్, ఆర్థోపెడిక్, ఆప్తల్మోలజి, జనరల్ మెడిసిన్ మరియు డెంటల్ స్పెషలిస్ట్ సేవలు అందించడం జరుగుతుంది అని అన్నారు. స్పెషలిస్ట్ ఆరోగ్య శిబిరాల షెడ్యూల్ ఇదీ : మార్చ్ 6న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాఘవాపూర్, 7న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఓదల మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అడ్డగుంటపల్లి, 9న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అల్లురు, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్నూర్, 10న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జనగాం మరియు పట్టాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 5 ఇన్ఇంక్లిన్, 11న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాగినేడు , మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లక్ష్మీపూర్, 12న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెద్దపల్లి, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామగుండం , 13న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామగుండం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీరాంపూర్, 14న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంతర్గం, 16న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బాసంతానగర్,17న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బేగంపేట్, 18న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎలిగేడు, 20న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గద్దలపల్లి, 23న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గర్రెపల్లి, 24న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జూలపల్లి, 25న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కామాన్పుర్, 26న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొలనూర్, 28న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూనారం, 30న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మేడారం, 31న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముత్తారం.లో నిర్వహించనున్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహిళా న్యాయవాదులకు సన్మానం

వుదయం సిద్దిపేట ప్రతినిధి (మార్చి 7)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయవాది పరిషద్ సిద్ది పేట జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అడ్వకేట్ బార్ అసోసియేషన్ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా న్యాయవాదులను శాలువాలు, మెమెంటోలతో సత్కరించి గౌరవించారు. కార్యక్రమాన్ని జాతీయత భావం ఉట్టిపడేలా నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయవాది పరిషద్ జిల్లా అధ్యక్షులు రామవరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం న్యాయవాది పరిషద్ అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళా న్యాయవాదులు మరియు యువ న్యాయవాదుల అభివృద్ధి కోసం స్టడీ సర్కిల్‌ను ప్రారంభించి, వారికి నూతన చట్టాలు మరియు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ రమేష్, సీనియర్ న్యాయవాదులు సాయిబాబా, జనార్ధన్ రెడ్డి, శివాజీ గణేష్, మణి, పవన్, న్యాయవాది పరిషద్ జిల్లా జనరల్ సెక్రటరీ బి.ప్రదీప్ కుమార్, కోశాధికారి బి.రవిప్రసాద్, సెక్రటరీలు శ్రీకాంత్, భాను, కళ్యాణి, నాగపూజతో పాటు పలువురు న్యాయవాదులు హాజరయ్యారు.




## ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ వేడుకలో నర్సారెడ్డి, చిట్టి దేవేందర్ రెడ్డి

వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి మార్చి 7

కొండపాక మండల పరిధిలోని రాంపల్లి గ్రామానికి చెందిన సీత అనిత భర్త యాదగిరికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన ఇంటి నిర్మాణ కార్యక్రమాలు పూర్తికాగా శనివారం రోజు జరిగే గృహప్రవేశ వేడుకకు ముఖ్యఅతిథిలుగా గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీత అనిత దంపతులకు చిరు కానుకగా పట్టుబట్టలు అందించి సన్మానం చేశారు నాయకులు.అనంతరం నర్సారెడ్డిమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తు ముందుకుసాగుతుందన్నారు కేవలం గజ్వేల్ నియోజకవర్గవ్యాప్తంగా మూడు వేల ఐదువందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, వీటిలో సుమారురెండు వేల ఇండ్లు ఇప్పటికే పూర్తికాగా మిగతా ఇండ్ల నిర్మాణపనులు జరుగుతున్నాయన్నారు. రెండవ దశలో కూడా సుమారు మూడు వేల ఐదువందల ఇందిరమ్మ ఇళ్ళను వచ్చే నెల నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. అర్హులైన పేదలు ఉంటే వారందరికి కూడా కాంగ్రెస్ పార్టీ తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లనుమంజూరు చేస్తామన్నారు.మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మడపు భూంరెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , వైస్ చైర్మన్ బట్ట పరశురాములు , కొండపాక మండల పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గజవెల్లి సుదర్శన్ , రాంపల్లి గ్రామ సర్పంచ్ బొమ్మ మల్లయ్య ,బంధారం సర్పంచ్ కొలుపుల గంగయ్య, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ వెంకట్ గౌడ్ , కొండపాక మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాబు , యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మెరుగు ప్రభాస్, మాజీ ఎంపీపీ అనసూయ కనక రాములు, మాజీ సర్పంచ్ మహాదేవ్ , కందుకూరి ఐలయ్య , తోటకూర మల్లేశం , మార్కెట్ కమిటీమాజీ వైస్ చైర్మన్ మంచాల చిన్న శీనివాస్ , మార్కెట్ కమిటీడైరెక్టర్లు చుక్కయాదయ్య , ఆరేపల్లి శ్రీనివాస్ గౌడ్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న గాయత్రీ విద్యా సంస్థల ఛైర్మన్




పెద్దపల్లి,మార్చి07 ( వుదయం ప్రతినిధి )

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్న పెద్దపల్లి గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు.పెద్దపల్లి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కలవైన రాజేందర్ గత కొంతకాలంగా పక్షవాతం పడి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. రాజేందర్ తొలుత పక్షవాతంతో ఆసుపత్రిలో చేరిన సమయంలోనే విషయం తెలుసుకున్న అల్లంకి శ్రీనివాస్ వెంటనే స్పందించి,అప్పట్లోనే రూ.5వేల ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. ఆయన దీనస్థితిని చూసి చలించిన అల్లంకి శ్రీనివాస్ తాజాగా మరోసారి ఆ కుటుంబాన్ని పరామర్శించారు.తక్షణ సాయం కింద మరో 10వేల రూపాయల నగదును అందజేసి ఆ కుటుంబానికి కొండంత భరోసా కల్పించారు.కష్టకాలంలో ఉన్న తోటి మనిషిని ఆదుకోవడానికి రెండు విడతలుగా ఆర్థిక తోడ్పాటునందించిన అల్లంకి శ్రీనివాస్ చొరవను స్థానిక జర్నలిస్టులు ప్రత్యేకంగా అభినందించారు.ఒక సామాన్యుడి కష్టాన్ని గుర్తించి,మానవత్వంతోస్పందించినందుకు జర్నలిస్టులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బైరి రవి క్రిష్ణ సరోజ దంపతుల షష్ఠి పూర్తి మహోత్సవం

కాజీపేట, మార్చి 07 (వుదయం ప్రతినిధి):

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి క్రిష్ణ సరోజ దంపతుల షష్ఠి పూర్తి మహోత్సవం శనివారం రోజున హనుమకొండ స్నేహనగర్ లోని ఎస్.వి కాన్వెన్షన్ హల్ లొ అంగరంగా వైభవంగా నిర్వహించారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, వడ్లకోండ వేణు గోపాల్ గౌడ్, బచ్చు ఆనందం, బోనగాని యాదగిరి గౌడ్, వరంగల్ శ్రీనివాస్, కార్పొరేటర్లు దాస్యం అభినవ్ భాస్కర్, జక్కుల రవి యాదవ్, గోపా అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్, తాళ్ల పల్లి రవి, డాక్టర్ లక్ష్మి నారాయణ, కాసగాని అశోక్, చిర్ర సుమన్, డ్యాగల శ్రీనివాస్,వడ్డేపల్లి కి చెందిన ప్రజలు తదితరులు హాజరై రవి క్రిష్ణ.. సరోజ దంపతులను ఆశీర్వదించారు.



## పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్లు పంపిణీ

వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధి మార్చి 7



కొండపాక మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు శనివారం రోజు పరీక్షా కిట్లను అందించారు కొండపాక గ్రామానికి చెందిన బోటనీ లెక్చరర్ ఆరుట్ల బాలకిషన్.రాబోయే పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు కావలసిన స్టేషనరీని స్వయంగా అందించారు ఆయన.ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ విఠల్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహాయంగా లెక్చర్ బాలకిషన్ అందిస్తున్నసేవా, సహకారాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. శ్రద్ధతో కృషి చేస్తే అసాధ్యమైనది ఏదీ లేదని ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ తుప్పుడు స్వామి, ఉపాధ్యాయులు రామస్వామి, హారతి, మహేందర్ రెడ్డి, సత్యలక్ష్మి, కనకయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

## వాహనాలకు ధ్రువపత్రాలు తప్పనిసరి

పెద్దపల్లి మార్చి 07 (వుదయం ప్రతినిధి)

వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలనీ , వాహనాలకు ధ్రువపత్రాలు ఉండాలని పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్ అన్నారు. శనివారం పెద్ద కాల్వాల వద్ద వాహనాల తనికి లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుక తరలిస్తున్న వాహనాలు తనికి చేయగా సరైన ధ్రువపత్రాలు, వాహనాలు నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం తో 12 ట్రాక్టర్ లను పోలీస్ స్టేషన్ తరలించి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ వాహన దారులు డ్రైవింగ్ లైసెన్స్ లేనిది నడుప రాదని, 18 ఏళ్లు నిండి ఉండి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉంటేనే వాహనాలు నడపాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో ఎచ్.పి.వి. సింగిల్ డోస్ వ్యాక్సిన్



పెద్దపల్లి మార్చి 07 (వుదయం ప్రతినిధి)

హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి ) వ్యాక్సిన్ ను 14 ఏళ్లు నిండిన బాలికలు తప్పనిసరిగా వేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ గారు అన్నారు. మార్చి 8, 2026 నాడు హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమము ప్రారంభమగుచున్న సందర్భముగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ హెడ్ కోటర్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ మరియు జనరల్ ఆసుపత్రి రామగుండం, సి.ఎచ్.సి. మంథని, సుల్తానాబాద్ పిల్లల వైద్యు లతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సమన్వయ సమావేశమును నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నుంచి రక్షణ కల్పించే ప్రాథమిక నివారణకు సింగిల్ డోస్ వ్యాక్సిన్ హెచ్ పి వి వ్యాక్సిన్ అని అన్నారు. పెద్ద పల్లి లోని జిల్లా ప్రధాన ఆసుపత్రి యందు మూడు నెలల పాటు ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు సింగిల్ డోస్ హెచ్ పి వి వ్యాక్సిన్ వేస్తారు అని అన్నారు. అలాగే జనరల్ ఆసుపత్రి రామగుండం, సి. ఎచ్. సి. మంథని, సుల్తానాబాద్ ల లో కూడా ఈ వ్యాక్సిన్ వేస్తారు అని అన్నారు. జిల్లాలోని 14 సంవత్సరాల బాలికలు తమ వయస్సు ధృవీకరణ ఐ.డి కార్డ్ తో, పేరెంట్ ను వెంట తీసుకుని రావాలి, పేరెంట్ సమ్మతి తో ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరారు. ఖాళీ కడుపు తో కాకుండా ఏమైనా తిని రావాలి అని, వ్యాక్సిన్ వేసుకున్నాక అర గంట వేచి ఉండాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో టివివిపి ఆసుపత్రుల సూపరింటెండ్ డా. శ్రీధర్, ప్రోగ్రాం అధికారులు డా.బి.శ్రీ రాములు, డా.బి.కిరణ్ కుమార్, పెడియాట్రిసియన్ లు డా.రవీందర్, డా. నరేష్, డా. శరత్ కుమార్, డా.శివాణి, స్టాటిస్టికల్ అధికారి సాలమ్మ, వి సి సి ఎం అఖిల పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు సన్మానం



పెద్దపల్లి మార్చి 07 (వుదయం ప్రతినిధి)

మహిళా శక్తికి ప్రాముఖ్యతనిస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకుని ఈరోజు అనగా తేదీ: 07.03.2026 రోజున నిట్టూరు గ్రామపంచాయతీ అవరణలో గ్రామస్థాయి మహిళా ఉద్యోగిమణులకు చిరుసత్కారం శాలువలతో సత్కరించి... మిఠాయిలు పంపిణీ చేసిన నిట్టూరు గ్రామ ప్రథమ పౌరురాలు సర్పంచ్ శ్రీమతి ఆకుల.సువర్ణ గారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కాజీపేట, మార్చి 07 (వుదయం ప్రతినిధి):



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాజీపేటలోని ఎన్ఐటీ సమీపంలో ఉన్న హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్ శాఖలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. బ్యాంకు అధికారుల ఆహ్వానం మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె డాక్టర్ శ్రీగోధ విష్ణు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బ్యాంకులో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసి వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.నేటి సమాజంలో మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు, గుర్తింపు లభించడం గర్వకారణమని తెలిపారు. తమ ఇంటి తలుపులు ఎల్లప్పుడూ ప్రజలకు తెరిచే ఉంటాయని మహిళా ఉద్యోగులకు భరోసా కల్పించారు.ఈ బ్యాంకు పూర్తిస్థాయిలో మహిళా ఉద్యోగుల చేత నిర్వహించబడుతున్న శాఖ కావడం విశేషమని, ఇది మహిళా సాధికారతకు మంచి ఉదాహరణగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డీఎఫ్సీ బ్యాంకు మహిళా సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం...

- 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయాలి...
- మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్



కోరుట్ల మార్చి 06 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ తెలిపారు ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను మున్సిపల్ కార్యాలయం నుండి కల్లూరు రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకు నిర్వహించి అనంతరం కొత్త బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ముందు ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు అనంతరం బస్టాండ్ ప్రాంగణాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు పార్టీలతో కలిసి శుభ్రం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ కమిషనర్ రవీందర్ పలువురు కౌన్సిలర్లు మహిళలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 8వ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం...



జగిత్యాల మార్చి 06 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరిగింది. జనరల్ కోర్సులకు సంబంధించి 4193 విద్యార్థులకు గాను 4138 విద్యార్థులు హాజరు కాగా 55 విద్యార్థులు గైర్హాజరయ్యారు ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 847 విద్యార్థులకు గాను 809 విద్యార్థులు హాజరు కాగా 38 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు మొత్తంగా 97.95శాతం విద్యార్థులు పరీక్షలు రాశారు అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత జగిత్యాల లోని ఎన్ ఎస్ వి ప్రైవేటు జూనియర్ కళాశాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు జిల్లాలోని ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం కలదు కావున అవసరమైన విద్యార్థులు వినియోగించుకోవాలని ఎవరైనా విద్యార్థులు శుక్రవారం పరీక్ష సరిగ్గా రాయకపోయినప్పటికి ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా రేపటి పరీక్షకు సిద్ధం కావాలని ఏలాంటి అనుచిత నిర్ణయాలు తీసుకోకూడదని సూచించారు జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని విద్యార్థులు ఏదైనా మానసిక ఒత్తిడి కి లోనవుతున్న వారు టెలి మానస్ సహాయ కేంద్రం నెంబర్ 14416 కి ఫోన్ చేసిమానసిక వైద్యుల సహాయం పొందగలరని జిల్లా పరీక్షల కన్వీనర్ బి నారాయణ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం.

- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్
- ఆడపిల్ల కానుకగా చీర అందజేత...
- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల మార్చి 06 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై ఆడబిడ్డకు చీరను కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మాదాసు లింగయ్య సత్తవ్వ దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని శుక్రవారం గృహప్రవేశం సందర్భంగా దంపతుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం చీర ను కానుకగా అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మీపూర్ ఆదర్శవంతమైన గ్రామమని లక్ష్మీ పూర్ గ్రామంలో 33 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని పేద మధ్య తరగతి ప్రజల చిరకాల కోరిక ఇండ్ల నిర్మాణం అని విడతల వారిగా 5 లక్షల రూపాయల మంజూరు తో సొంతింటికల సాకారం అయిందని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గొప్ప కార్యక్రమం అని ప్రజా ప్రతినిధులకు గొప్ప అవకాశం అని గ్రామాల్లో పారిశుధ్యం ప్లాస్టిక్ నివారణ తాగునీటి వృధా పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు ప్రభుత్వ కార్యాచరణ ప్రజల సహకారం తో గ్రామంలో సాధ్యం అవుతుందన్నారు 99 రోజుల కార్యాచరణ లో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవిత ఉప సర్పంచ్ సత్తిరెడ్డి ఎంపీడీవో రమాదేవి మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ చెరుకు జాన్ రాజీరెడ్డి గంగన్న రాజేష్ బోనగరి నారాయణ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ డ్రామా సర్టిఫికెట్ల ప్రధానోత్సవం...



కోరుట్ల మార్చి 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో గల పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సైన్స్ డ్రామా ప్రదర్శించిన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధాన ఉత్సవం ప్రేరణత్మక సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా సైన్స్ అధికారి డిఎస్ఓ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఇట్టి సభ కార్యక్రమానికి పాఠశాల గెజిట్ ప్రధానోపాధ్యాయులు వల్ల కొండ గంగాధర్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ధరిత్రి మాత ఆవేదన అనే సైన్స్ డ్రామా ద్వారా పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించిన విద్యార్థులను డిఎస్ఓ రాజశేఖర్ ప్రత్యేకంగా అభినందించారు స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ మెంటల్ జనాబ్ మహ్మద్ అబ్దుల్ రహుల్ మాట్లాడుతూ ద బయోసైన్స్ ఫోర్స్ దునియా బద్లేగి లక్ష్యం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమేనని పేర్కొన్నారు అనంతరం సైన్స్ డ్రామాలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అయేషా సిద్ధిఖా హనియా మునజ్జా ఫాతిమా సుల్తానా అమ్రా మహ్విష్ ఆది బాబేగం జవేరియా మహమూద్ అలీ షిఫా ఫాతిమా అపియా సిద్దికా సిమ్రా మహిళ సుమేరా మహిన్ లు జిల్లా సైన్స్ అధికారి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు సేవలను గుర్తు చేసుకున్నారు హెడ్గార్ల్ అమేషా సిద్ధిఖా తెలుగులో ప్రసంగించి అందరిని ఆకట్టుకోగా ఆదిబా బేగం మదీహ నాజ్ అప్షా ఫిర్దౌస్ తమ ప్రసంగాల ద్వారా సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు జ్ఞాపకశక్తి సానుకూల ఆలోచనపై వర్క్ షాప్...



కోరుట్ల మార్చి 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల కేరళ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థుల కోసం జ్ఞాపకశక్తి సానుకూల ఆలోచన పరీక్షలపై ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఒక ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ ఎంఎ భారీ ప్రిన్సిపాల్ సేలీన్ భారీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ వర్క్ షాప్ ను సైకాలజిస్ట్ డి మురళీధర్ నిర్వహించి విద్యార్థులకు జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుకునే పద్ధతులు సమయ నిర్వహణ ఒత్తిడిని నియంత్రించే మార్గాలు సానుకూల ఆలోచనతో లక్ష్యాలను సాధించాల్సిన అవసరాన్ని వివరించారు విద్యార్థులకు ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ నిరంతర సాధన విజయవంతం చేయడానికి ముఖ్యమని ప్రోత్సహించారు చివరగా విద్యార్థులతో ప్రశ్నలు సమాధానాలు కార్యక్రమం నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు.

## మాజీ ఎమ్మెల్యే దాము సేవలు చిరస్మరణీయం...

- నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చిట్నేని రఘు



మెట్ పల్లి మార్చి 07 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకట రమణ రెడ్డి (దాము) ప్రజాక్షేత్రంలో అందించిన సేవలు చిరస్మరణీయమని నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చిట్నేని రఘు అన్నారు శనివారం మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకట రమణ రెడ్డి జయంతి సందర్భంగా పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చిట్నేని రఘు మాట్లాడుతూ మెట్ పల్లి ఎమ్మెల్యేగా దాము ఎనలేని సేవలను అందించారని గుర్తు చేశారు ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని కోరారు ఈకార్యక్రమంలో నాయకులు రేండ్ల రాజన్న గడ్డం శివారెడ్డి గడ్డం రాజారెడ్డి కొండ్లేపు శ్రీనివాస్ వేముల రవి తోకల సత్యనారాయణ అశోక్ న్యాయవాది మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల పోషణ విస్మరిస్తే జైలుకే...

- జగిత్యాల ఆర్డీవో పి మధు సూదన్



జగిత్యాల మార్చి 07 (వుదయం ప్రతినిధి) వృద్ధ తల్లిదండ్రుల పోషణ విస్మరించి వేధింపులకు గురి చేస్తే వారి వారసులకు జైలు శిక్ష విధిస్తామని జగిత్యాల డివిజన్ వయో వృద్ధుల సంరక్షణ ట్రిబ్యునల్ చైర్మన్ ఆర్డీవో పి మధు సూదన్ హెచ్చరించారు శనివారం వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆర్డీవో మధుసూదన్ వెల్గటూర్ మండలం జగదేవ్ పేటకు చెందిన బద్దం అనంత రెడ్డి అదే మండలం ముక్కట్రావ్ పేటకు చెందిన అయిండ్ల లచ్చయ్య పెగడపల్లి మండలం నంచర్ల గ్రామానికి చెందిన రాగి లింగయ్య కొడిమ్యాల మండలం ఆరెపెల్లి గ్రామానికి చెందిన గాదె మల్లేశం జగిత్యాల మండలం తిప్పన్న పేట గ్రామానికి చెందిన సుద్దాల రాయబోసు ల కొడుకులు కూతుర్లు కోడళ్ళను విచారించారు సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వృద్ధ తల్లిదండ్రుల పక్షాన వాదనలు వినిపిస్తూ న్యాయం చేయాలని కోరారు విచారణ కు హాజరు కాని వారిపై సైతం చట్ట రీత్యా చర్యలకు ఆర్డీవో నోటీసులు జారీ చేశారు విచారణల్లో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ అసిస్టెంట్ గౌరిశెట్టి విశ్వనాథం ఎఫ్ ఆర్ వో కొండయ్య సెక్షన్ సీనియర్ సహాయకులు పద్మజ లు పాల్గొన్నారు.

# తీవ్రమైన ఎండలతో జాగ్రత్త



మూడు రోజులు తీవ్రమైన ఎండలతో జాగ్రత్తగా ఉండాలి డిఎంహెచ్ఓ డాక్టర్ జె సంధ్యా కిరణ్మయి గద్వాల మా ర్చి 07 (వుదయం ప్రతినిధి) గద్వాల జిల్లా ప్రజలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జె సంధ్యా కిరణ్ మై రానున్న మూడు రోజులలో చాలా తీవ్రమైన ఎండలు ఉంటాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...

- 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలి...
- అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలి...
- ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...



జగిత్యాల మార్చి 06 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సూచించారు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు శుక్రవారం తేది 6 3 2026న కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై సన్నాహక సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ సలహాదారు అర్కర వేణుగోపాలరావు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లు పాల్గొన్నారు మొదటగా స్థానిక ప్రజా ప్రతినిధులైన పార్లమెంటు సభ్యులు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు కార్పొరేషన్ మేయర్లు జిల్లా కలెక్టర్లు పోలీసు అధికారుల నుండి ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయు విధానం గురించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గురించి దానిని జగిత్యాల జిల్లాలో అమలు చేయు విధానం గురించి సవివరంగా వివరించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అధికారులు ఒక సవాలుగా స్వీకరించి విజయవంతం చేయాలని సూచించారు గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు ఇప్పటివరకు గుర్తించిన అంశాలను ఈ కార్యక్రమంలో పూర్తయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమం ద్వారా 99 రోజులకు ముందు 99 రోజుల తర్వాత ఖచ్చితమైన ప్రత్యేక మార్పు కనబడే విధంగా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని కోరారు గ్రామ సభల ద్వారా ప్రజల నుండి వచ్చే వినతులను స్వీకరించి వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందుకున్న వారి వివరాలను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని సూచించారు ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రిగా జిల్లా స్థాయిలో స్థానిక ప్రజా ప్రతినిధులు పేర్కొనబడిన అంశాలు ముఖ్యంగా నీటిపారుదల శాఖ రోడ్డు భవనాల శాఖలో గుర్తించిన అంశాలను ప్రభుత్వ నిధుల లభ్యత మేరకు ఆయా అంశాలు పూర్తయ్యే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పేర్కొన్న పది అంశాలు పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైల్ల క్లియరెన్స్ ఆరోగ్యం సురక్షితంగా చేరండి (ఆరైవ్ అలైవ్) సంక్షేమం పిల్లల భద్రత రక్షణ డ్రగ్స్ కు నో రైతులు( వ్యవసాయం) విద్య యువత క్రీడలు మహిళలు పర్యావరణం పై అంశాలను అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసే విజయవంతం అయ్యే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు క్షేత్ర స్థాయిలో ఇంకా చేయవలసిన పనులు పెండింగ్లో ఉన్న పనులు ప్రజల అవసరాలు గురించి తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు కార్యక్రమాన్ని గ్రామ పట్టణ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించాలని ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయి చొరవ తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరేలా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సహాయపడుతుందని తెలిపారు ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రజాప్రతినిధులు అధికారులు కలిసి పని చేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని అన్నారు అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సంబంధించిన లోగోను ఆవిష్కరించడం జరిగింది ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పార్లమెంటు సభ్యులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కార్పొరేషన్ మేయర్లు ఉమ్మడి జిల్లా కలెక్టర్లు పోలీస్ కమిషనర్లు జిల్లా ఎస్పీలు అదనపు కలెక్టర్లు మున్సిపల్ చైర్మన్లు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల మండలంలో అభివృద్ధి పనులను పరిశీలన...

- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



జగిత్యాల మార్చి 07 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రం ధమ్మాయిపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ శనివారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రం ధమ్మాయిపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు గ్రామపంచాయతీ భవనం అంగన్వాడీ కేంద్ర భవనం తదితర అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ పథకం ద్వారా లబ్ధిదారులకు త్వరితగతిన ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన డ్రైనేజీలను శుభ్రంగా ఉంచుతూ పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్ జిల్లా హౌసింగ్ అధికారి ప్రసాద్ ఎమ్మార్వో ఎంపిడివో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14 నుంచి 10వ తరగతి పరీక్షలు...

కోరుట్ల మార్చి 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలంలోని అర్బన్ రూరల్ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో చదివే విద్యార్థుల కోసం తెలంగాణ విద్యాశాఖ ఈ సంవత్సరం మార్చి/ ఏప్రిల్లో నిర్వహించే పదవ తరగతి పరీక్షల కోసం 8 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి పరీక్షలు తేదీ 14 3 2026 నుండి ప్రారంభమై 13 4 2026 వరకు జరుగును ఈ పరీక్షలకు మొత్తం 1684 మంది విద్యార్థులు హాజరవుతున్నారు 8 పరీక్ష కేంద్రాలకు గాను ఎనిమిది మంది చీఫ్ సూపరింటెంట్లు 8 మంది డిపార్ట్మెంటల్ అధికారులను ఇద్దరూ వెహికల్ ఇన్చార్జిలను ఇద్దరు కస్టోడియన్స్ పోలీస్ స్టేషన్లో కోశ్చన్ పేపర్లు భద్రపరుచుటకు నియమించడం జరిగింది 8 పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు ఫర్నిచర్ ఫ్యాన్స్ ట్యూబ్ లైట్లు మూత్రశాలలు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది సి ఎస్ డి ఓ ల వివరములు పట్టికలో ఇవ్వడం జరిగిందని కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేషం తెలిపారు.

# పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే...

– కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్



మెట్ పల్లి మార్చి 07 (వుదయం ప్రతినిధి) మెట్ పల్లి పట్టణంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే చేస్తున్న కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహిస్తున్న సర్వేల్లో భాగంగా మెట్ పల్లి పట్టణంలో గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలు గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో భాగంగా మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ట్యాబ్ ద్వారా పట్టణంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు తొలి విడతలో కుటుంబ యజమాని పేరు సభ్యులు వారి విద్యా అర్హతల గురించి చదువు మానేసిన ఉన్నత చదువులు వృత్తి విద్య కోర్సులు ఉ ద్యోగం స్వయం ఉపాధి వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో ఎన్ని గంటలు పని చేశారో ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హెచ్ఎం స్పందన మున్సిపల్ మేనేజర్ ఎస్ వెంకటలక్ష్మి ఎంపీ ఎస్ఓ గంగారెడ్డి మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్ మాదారపు ప్రగతి ముద్దం రచన బిల్ కలెక్టర్స్ పటేరి ధర్మేందర్ కుంట నిఖిల్ పాలెపు స్వప్న మార్గం రాకేష్ మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది ఆర్పీలు గుజ్జేటి సరోజ సుద్దాల అమల జంగం స్వప్న మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



అలంపూర్ మార్చి 07 (వుదయం ప్రతినిధి): మనోపాడు మండలం పెద్దపోతులపాడు గ్రామంలోని గ్రామ సేవా కేంద్రంలో ఎస్బిఐ ఫౌండేషన్, భవిష్య భారత్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రజాక్ మాట్లాడుతూ " నేటి కాలంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు, మన గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు కూడా అన్ని రంగాల్లో ఎదగాలని, ముఖ్యంగా విద్యా, ఉపాధి రంగాల్లో రాణించాలని" తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఓబులమ్మ మాట్లాడుతూ " మహిళలకు భవిష్య భారత్ అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఎంతగానో ఉపయోగకరం అని, ఒక నైపుణ్యాన్ని నేర్చుకొని ఆర్థికంగా ఎదగడానికి సహకరిస్తుందని" తెలిపారు. ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ " గ్రామ సేవా కార్యక్రమంలో భాగంగా అన్ని రంగాలతో పాటు మహిళల సాధికారత కూడా ఈ కార్యక్రమంలో భాగమని, అందులో భాగంగా కేవలం శిక్షణ మాత్రమే కాకుండా వారు ఒక సమూహంగా ఏర్పడి ఉపాధి పొందేలా వారికి అవసరమైన సహకారాన్ని కూడా అందిస్తామని" తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్స్, ఆట పోటీలలో గెలిచిన మహిళలకు బహుమతులను అందించారు.

# విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి...

– జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి



జగిత్యాల మార్చి 07 (వుదయం ప్రతినిధి) రాయికల్ మండలం అల్లీపూర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే బాయ్స్ వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి శనివారం రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని మహాత్మా జ్యోతి రావు పూలే బాయ్స్ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వసతి గృహం పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అధికారులకు ఆదేశించారు తప్పనిసరిగా వసతి గృహం ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని వసతి గృహం ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా విద్యార్థులకు వండుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, వంటలు గ్యాస్ పొయ్యి మీదనే వండాలని కూరగాయలు తాజాగా ఉండాలని వంట సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కు సూచించారు అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించారు భోజన వసతుల గురించి విద్యార్థులతో నేరుగా అడిగి తెలుసుకున్నారు.

అలాగే ఉన్నత లక్ష్యాలు సాధించాలంటే క్రమ శిక్షణ గల విద్య అవసరమని విద్యార్థులు అనుకున్న ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు అదేవిధంగా కిచెన్ గార్డెన్ లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరేందుకు నిరంతరం శ్రమించాలి.

– కొడిమ్యాల మండలం నాచుపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన...

– జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



జగిత్యాల మార్చి 07 (వుదయం ప్రతినిధి): కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు అందిస్తున్న కామన్ మెనూ ప్రకారం వండుతున్న ఆహారాన్ని పరిశీలించారు వంటగది పరిశుభ్రత ఆహార నాణ్యత నిల్వ విధానాలు తదితర అంశాలను సమీక్షించారు స్టోర్ రూమ్ లో ఉన్న బియ్యం పప్పులు కూరగాయలు ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు అనంతరం పదవ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తూ పదో తరగతి విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం తీసుకుంటున్న ప్రణాళికలపై అక్కడి స్పెషల్ ఆఫీసర్లు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక తరగతులు రివిజన్ ప్లాన్ మోడల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు మెస్ కమిటీ వ్యవహారాలపై వివరాలు తెలుసుకుని కమిటీ సమావేశాలు నిరంతరంగా నిర్వహించాలని సూచించారు విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న అన్ని వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు అదే విధంగా పాఠ్యంశాల్లోని పలు ప్రశ్నలు అడిగి వారి చదువు లక్ష్యాలు ఆశయాల గురించి తెలుసుకుని ప్రోత్సహించారు చదువును ఇష్టంతో చదివి భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకొని మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు జిల్లాకు మరియు రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

విద్యార్థుల ఆరోగ్యం భద్రత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారికి అందుతున్న ఆహారం వసతి సదుపాయాలపై నేరుగా అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము డిపివో మదన్ మోహన్ ఎంపిడివో స్వరూప రాణి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కి చదువు లేదని ఏమి తెలియదని విమర్శించిన ఎంపీ...

– ప్రధాన మంత్రి ఎంత వరకు చదివారు...

– జగిత్యాల అభివృద్ధి నా ప్రధాన ఎజెండా...

– జగిత్యాల మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మీడియా సమావేశం.



జగిత్యాల మార్చి 07 (వుదయం ప్రతినిధి) ఎంపీ అరవింద్ కేంద్రీయ విద్యాలయం విషయంలో ఎమ్మెల్యే సంజయ్ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు నన్ను పని గట్టుకొని బద్నాం చేయాలనీ ఈర్ష్యా తో కూడిన మాటలు మాట్లాడటం నిందలు వేయడమే పనిగా పెట్టుకున్నారని జగిత్యాల ప్రజలు నన్ను గెలిపించారు ఆది వారికి వారి అనుచరులకు నచ్చక కావాలని నాపై పచ్చి అబద్ధాలు మాట్లాడడాన్నీ పూర్తిగా ఖండిస్తున్నానన్నారు జగిత్యాల అభివృద్ధి పనులతో నేను సమాధానం చెప్తా ఎప్పుడూ ప్రెస్ మీట్ లు పెట్టీ విమర్శించడం నా నైజం కాదని ట్యాక్స్ లేని మాటలు ఎవరు ఏదైనా మాట్లాడవచ్చునని జగిత్యాల పట్టణ అభివృద్ధి నా ప్రధాన ఎజెండా అన్నారు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గత ఏడాది నవంబర్ 2025 లో కేంద్రీయ విద్యాలయం స్థలం కోసం లేఖ రాయడం జరిగింది మంత్రి ఎండార్స్ చేసిన పత్రాలు సైతం వాట్సాప్ కూడా చేస్తా. ఎలాంటి ఫోర్జరీ లేదు అవసరమైతే ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపవచ్చునని ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ కేంద్రీయ విద్యాలయం మినీ స్టేడియం కు స్థలం ఇవ్వాలని జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సైతం కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని కొన్ని సార్లు పనుల్లో జాప్యం జరుగుతుంది అంత మాత్రాన వ్యక్తి కేంద్రం గా విమర్శ చేయడం తగదని ఎంపీ మాటలు వారి విజ్ఞత కే వదిలేస్తున్నానన్నారు కేంద్రీయ విద్యాలయం విషయంలో నేను చేసిన ప్రతి పని పూర్తి ఆధారాలతో ఉన్నాయి సోషల్ మీడియా యుగంలో ఎది దాచాలన్నా ఏదీ దాగదన్నారు చలిగల్ వాళంతరి లో దాదాపు ఇంకా 80 ఎకరాలు భూమి ఉందని ఇంటిగ్రెటెడ్ స్కూల్ కి టెండర్ ప్రక్రియ పూర్తి అయింది కాంట్రాక్టర్ కూడా రెడీ గా ఉన్నడు తీకేంద్రీయ విద్యాలయం టెండర్ కాంట్రాక్ట్ గురించి తనకు సమాచారం లేదు ఎవరో తెలియదు సిద్ధంగా ఉన్న ఇంటిగ్రెటెడ్ స్కూల్ కి స్థలం విషయంలో కొంత ఆలస్యంతో విద్య సంస్థల ఏర్పాటు కోసం విద్యార్థుల విద్య కోసం నిరంతరం పని చేస్తున్నానని కేంద్రీయ విద్యాలయం గురించి కలెక్టర్ దృష్టికి స్థలం విషయం రాగా ఆర్డీవో చలిగల్ వాలాంతరి స్థలం మ్యాప్ తో సహా సర్వే చేసి 5 ఎకరాలు పంపడం జరిగిందని మంత్రులను ముఖ్యమంత్రి ఇట్టి స్థలం విషయం లో పలుమార్లు కోరడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశించారు కొంత ఆలస్యం అవడం సహజం అన్నారు ఆర్టికల్ 275 కింద గిరిజనులకు రావాల్సిన నిధులు కేంద్ర మంత్రిని గతంలో కోరగా ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదని జగదల్ పూర్ నిజామాబాద్ జాతీయ రహదారి అనంతారం బ్రిడ్జి రాయికల్ సింగరావు పెట్ బ్రిడ్జి విషయం లో నిధులు మంజూరు చేయాలని ఎంపీ ని కోరగా నిధుల మంజూరుకు జాప్యం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు కలిసి పని చేస్తే అభివృద్ధి సాధ్యం అంతేకాని విమర్శ లు చేయటం సరికాదని జగిత్యాల నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు మీ వంతుగా కేంద్రం నుండి నిధులు మంజూరు కోసం ఎంపీ కృషి చేయాలని కోరారు కేంద్రీయ విద్యాలయం విషయంలో రాజకీయాలు చేయడం బాధాకరమని అన్ని వర్గాల వారు కలిసి నన్ను గెలిపించారని సేవా కోసమే ప్రజలలోకి వచ్చానని వ్యక్తి గత దూషణలు రాజకీయాలకు మంచిది కాదన్నారు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి బిఆర్ఎస్ చైర్ పర్సన్ గా ఉండి 6 నెలలు ఎంపీ తో చర్చలు జరిపి బీజేపీ లో చేరారని ఎంపీ యే అన్నారని ప్లాన్ ప్రకారం నాపై వ్యక్తి గత దూషణలు మాజీ ఛైర్మెన్ చేశారని నేడు తెలిసిందన్నారు వారి అనుచరుల కోసమే తప్పుడు సమాచారంతో నాపై ఎంపీ విమర్శలు చేస్తున్నారని జగిత్యాల ప్రజలు ఓట్లు వేయలేదని ఎంపీ చిన్న చూపు చూస్తున్నారన్నారు అందువల్లనే నవోదయ ను కోరుట్ల కు కేటాయించారా అని ప్రశ్నించారు చలిగల్ స్థలం జాప్యం కావడంతో ప్రజలకు విద్యార్థులకు రైతులకు ఉపయోగంగా ఉన్న అంతర్గం అంబారీ పెట్ నూకపల్లి తదితర స్థలాన్ని నేను సూచించడం జరిగిందని గ్రూప్ రాజకీయాలను నేను ప్రోత్సహించనని అన్ని పార్టీల నాయకులు సొంత పార్టీ గ్రూప్ నాయకులు సైతం ప్రజల ఆమోదం ఉన్న వారినే టార్గెట్ చేస్తారన్నారు ముఖ్యమంత్రి కి చదువు లేదని ఏమి తెలియదని విమర్శించిన ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రధాన మంత్రి ఎంత వరకు చదివారో చెప్పాలని మోడి జి నీ చాయ్ వాలా అని పిలిస్తే కానీ అలా పిలుస్తామా మేము హుందాగా ఉంటాం అని ఎంపీ ని ప్రశ్నించారు ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని అనంతరం మన ప్రాంత అభివృద్ధి పై దృష్టి సారించాలని అభివృద్ధి విషయంలో కేంద్ర నిధులు అవసమైతే ఎంపీ తో కలిసి పని చేస్తానని రాజకీయాల్లు ఆదర్శంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువాల జ్యోతి లక్ష్మణ్ వైస్ చైర్మన్ పర్వీన్ మున్నా మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రాజేష్ టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ చాంద్ నాయకులు గట్టు సతీష్ క్యాదసు నాగయ్య బాలే శంకర్ తోట మల్లికార్జున్ అహమ్మద్ చందా పృథ్వీ బద్దం జగన్ మోహన్ రెడ్డి బోడ్ల రాజు కొలగాని సత్యం మ్యానపురి మహేష్ కయ్యుం కుసరి అనిల్ కౌన్సిలర్ లు దుమాల రాజ్ కుమార్ సాయి కిరణ్ ఏనుగుల రాజు శ్రీనివాస్ శ్రీరామ్ భిక్షపతి రామకృష్ణ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణవేణి హైస్కూల్ లో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

– ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ ఐ శ్రీనివాసరావు



అలంపూర్ మార్చి 07 (వుదయం ప్రతినిధి): అలంపూర్ నియోజక వర్గం అయిజ పట్టణంలోని శ్రీ కృష్ణవేణి హై స్కూల్ నందు శనివారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ ఐ శ్రీనివాసరావు హాజరైనారు. మొదట పాఠశాల హెడ్మాస్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాపించి 15 సంవత్సరాలు అవుతుందని, మొదటి సంవత్సరం 230 మంది విద్యార్థులతో ప్రారంభమైనదని తెలిపారు. మండలంలోనే మా పాఠశాల మంచి ఫలితాలు సాధిస్తూ మొదటి స్థానంలో ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం మంచి ఫలితాలు సాధిస్తూ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ర్యాంకులు సాధించి మండలంలోనే మంచి పేరు ప్రఖ్యాతులు సాధించామని తెలిపారు. ఇందులో విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో వున్నదని తెలిపారు. ఈ సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని ఎ. ప్రతిభ మాట్లాడుతూ గత సంవత్సరం పద్మ సాధించిన (585/600) మార్కులను ఖచ్చితంగా అధిగమిస్తామని సభా ముఖంగా తెలిపారు. ముఖ్య అతిధిగా వచ్చిన ఎస్ ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాఠశాలను వీడి ఉన్నత చదువుల కోసం వెళ్లే సమయంలో వారికి వీడ్కోలు పలకడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమం అని తెలిపారు. 10 వ తరగతి, ఇంటర్మీడియట్ కష్టపడి చదివితే జీవితంలో సుఖపడుతావని తెలిపారు. కావున ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని కొరకు నిర్విరామంగా కృషి, పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని అంత వరకు విశ్రమించకూడదని తెలిపారు. తరువాత ఉపాధ్యాయులు భవిష్యత్తు లో ఎలా ముందుకు సాగాలో మంచి సూచనలు ఇచ్చారు. 10వ తరగతి విద్యార్థులు పాఠశాలలో గడిపిన మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కొంత మంది విద్యార్థులు ప్రసంగాలు చేశారు. పాటలు, నృత్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చివరగా 10వ తరగతి విద్యార్థులు తమ గురువులకు, పాఠశాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరైనారు.

# ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ అభియాన్...

– గౌతమ్ ఉన్నత పాఠశాల ఎన్ సీ సీ విద్యార్థులకు అవగాహన సదస్సు



కోరుట్ల మార్చి 07 (వుదయం ప్రతినిధి) స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో గౌతమ్ ఉన్నత పాఠశాల ఎన్ సీ సీ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు ఏరియా ఆసుపత్రి సుపరెండెంట్ డాక్టర్ సునీత రాణి మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు మంచి ఆరోగ్యానికి మూలమని తెలిపారు ప్రతి ఒక్కరు తమ ఇల్లు పాఠశాల చుట్టు పక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం చెత్త డబ్బాలో వేయాలని తెలిపారు అలాగే ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని వివరించారు విద్యార్థులకు వ్యక్తి గత పరిశుభ్రత పై అలాగే చేతులు తరచుగా కడుక్కోవడం పరిశుభ్రమైన నీళ్లు తాగడం ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వంటి అలవాట్లు పాటించడం ద్వారా అనేక వ్యాధులు నివారించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛభారత్ లక్ష్యాలను సాధించేందుకు తమ వంతు బాధ్యతగా పరిశుభ్రతను పాటిస్తామని స్వచ్ఛ తెలంగాణ స్వచ్ఛ భారత్ అనే ప్రతిజ్ఞ చేయించారు అనంతరం గౌతమ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆసుపత్రి కి విచ్చేసి ఆసుపత్రిలో ఉన్న చెత్త చేదరాన్ని ఎన్ సీ సీ విద్యార్థులు శుభ్రపరచారు ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సుపరెండెంట్ డాక్టర్ సునీత రాణి ఆర్ఎంఓ డాక్టర్ వినోద్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ శానిటేషన్ సూపర్వైజర్ మర్రి సంతోష్ ఐ సి ఎన్ సురేందర్ జ్యోతిర్మయి గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపి కిజార్ క్రిస్టినా విజయ నాయక్ స్కూల్ విద్యార్థులు ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "99 రోజుల" కార్యాచరణలో భాగంగా పనుల పరిశీలన...



జగిత్యాల మార్చి 07 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం రాయికల్ మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి రాజ గౌడ్ మున్సిపల్ చైర్మన్ తో కలిసి పరిశీలించారు మున్సిపల్ పరిధిలో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలు మౌలిక వసతుల అభివృద్ధి పనులు డ్రైనేజీ శుభ్రపరిచే పనులు చెత్త సేకరణ విధానం తదితర అంశాలను అదనపు పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు అలాగే ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేసి లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు పట్టణ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు పని చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలంపాడు పాఠశాలను సందర్శించిన

– కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శివకుమార్



గద్వాల మార్చి 07 (వుదయం ప్రతినిధి): ధరూర్ మండలం ర్యాలంపాడు పాఠశాలను మార్లబీడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ శివకుమార్ శనివారం రోజు సందర్శించారు. ఈ సందర్భంగా 4వ తరగతి పరిసరాల విజ్ఞానం బోధన తీరును పరిశీలించారు. అన్ని తరగతులకు నిర్వహించిన ఎఫ్ఏ 4 పరీక్ష ఫలితాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. ఈనెల తొమ్మిది నుండి ప్రారంభమయ్యే ఎండ్ లైన్ టెస్ట్ కు విద్యార్థులను సంసిద్ధులను చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండాలని సూచించారు. మరుగుదొడ్లు పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉండాలని స్కావెంజర్కు ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రత్యేక కార్యక్రమాన్ని అనుసరించి పాఠశాల తరగతి గదులను పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వాటికి సంబంధించిన ఫోటోలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు.



## వాసవీ ఎక్సలెన్సీ అవార్డ్ అందుకున్న పొనకల్ సర్పంచ్

**జన్నారం, మార్చ్ 7(వుదయం విలేకరి)**
జన్నారం మండలంలోని పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ వాసవీ ఎక్సలెన్సీ అవార్డ్ అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎస్.వి.ఎమ్ గ్రాండ్ హోటల్ లో శుక్రవారం జరిగిన వాసవీ క్లబ్ సికింద్రాబాద్ కపుల్స్ సమావేశంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సిద్ధ వెంకట సూర్య ప్రకాష్ రావు చేతుల మీదుగా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ ను జిల్లా ఆర్యవైశ్య సంఘము, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సికింద్రాబాద్ కపుల్స్ అధ్యక్షుడు గోలి రమేష్, సెక్రటరీ వినోద్ పసునూరి, ట్రెజరర్ రవి కొందూరి, తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల పందేల నిర్వాహకుల అరెస్ట్

*- 9 మంది అరెస్ట్ , రిమాండ్*
*- ఒక బైక్ , 3 సెల్ ఫోన్ లు , 3 కోళ్లు, 15 కత్తులు*
*- 14 వేల నగదు స్వాధీనం*

**పెద్దపల్లి ఫిబ్రవరి 06 (వుదయం ప్రతినిధి)**
పెద్దపల్లి మండలం లోని పలు గ్రామాల్లో కోడి పందేలు నిర్వహిస్తూ జల్సాల కు అలవాటు పడిన వారిని పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా వారి నుండి ఒక ద్విచక్ర వాహనం, 3 సెల్ ఫోన్లు , 3 పందెం కోళ్లు , 15 కోళ్ల కత్తులు, రూ.14 వేలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మల్లేష్ మాట్లాడుతూ మండలం లోని గ్రామాల్లో అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. 9 మందిని రిమాండ్ కి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## విద్యార్థుల ప్రతిభకు వేదికగా సాంస్కృతిక వేడుకలు

*ఆంగ్లో వేదిక్ పాఠశాలలో సాంస్కృతిక సంబరాలు*
*విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాలు అవసరం డీఈఓ కె. రాము*



**ధర్మపురి, మార్చి07(వుదయం ప్రతినిధి):**
పట్టణంలోని ఆంగ్లో వేదిక్ కన్వెంట్ హై స్కూల్ ఆధ్వర్యంలో సాంస్కృతిక దినోత్సవాన్ని శనివారం బస్ స్టాండ్ సమీపంలోని మినీ టిటిడి హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము,ఎంఈఓ సీతా లక్ష్మీ హాజ రయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యతో పాటు సాంస్కృతిక, సహపాఠ్య కార్యక్ర మాలు విద్యార్థుల సమగ్ర అభివృ ద్ధికి అవసరమని పేర్కొన్నారు. అనంతరం ఎంఈఓ మాట్లాడు తూ విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు నృత్యాలు,పాటలు, సాం స్కృతిక ప్రదర్శనలతో ప్రేక్ష కులను అలరించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల కరస్పాండెంట్ సంఘ నబట్ల. దినేష్,ప్రిన్సిపాల్ తోట. శంకర్,డైరెక్టర్ జి. శ్రీనివాస్, అసో సియేట్ డైరెక్టర్ సంఘనబట్ల. సంతోషి,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి జిల్లాకు ఒక వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి...

జగిత్యాల మార్చి 07 (వుదయం ప్రతినిధి) ప్రతి జిల్లా కు ఒక వెల్నెస్ సెంటర్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసి స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ కు అప్పగించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కరబూజ రవీందర్ అన్నారు శనివారం స్థానిక పెన్షనర్స్ భవన్ లో జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశం జరిగింది ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు రవీందర్ ప్రధాన కార్యదర్శి కొలిచాల రవీందర్ ల సారథ్యంలో జరుగగా ఇందులో కార్యదర్శి తన నివేదికను ప్రవేశ పెట్టారు అనంతరం పలు తీర్మానాలను ఆమోదించారు ఫిబ్రవరి 2026 నాటికి పదవి విరమణ పొందిన ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను ఏక మొత్తంగా చెల్లించాలన్నారు ఉద్యోగుల హెల్త్ స్కీం ను స్వయం ప్రతి పత్తి గల సంస్థ కు అప్పగించాలని కోరారు ప్రతి జిల్లాకు ఒక వెల్ నెస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు రాష్ట్ర సంఘములో జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన ఎల్లా గంగరాజం ను జిల్లా సంఘం పక్షాన సన్మానించారు ఈ కార్యక్రమం లో జగిత్యాల అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు మెట్ట మల్లిఖార్జున్ కంటే అంజయ్య తోపాటు కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి మల్యాల కొడిమ్యాల యూనిట్స్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు అలాగే ఆర్థిక కార్యదర్శి గుండేటి గంగాధర్ జిల్లా బాద్యులు ఎన్నమనేని అశోక్ రావు సిరికొండ గంగారాం దత్తాత్రేయ ప్రభు కనక తార పద్మావతి సుధాకర్ రావు చంద్రశేఖర్ మధు సుధన్ లు పాల్గొన్నారు

# బస్సు షెల్టర్ లేక ప్రయాణికుల ఇక్కట్లు

- ప్లెక్సీల నీడనే ఆర్టీసి బస్సుల కోసం ప్రయాణికుల నిరీక్షణ



**గద్వాల మార్చి 07 (వుదయం ప్రతినిధి):**
గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర మండుటెండల్లో ప్రయాణికులు మలమల మాడుతున్నారు. అకాల వర్షాలతో తడుస్తున్నారు. అయిన అధికారుల్లో చలనం కరువాయ్యే. బస్సు షెల్టర్ లు లేక ప్రయాణికులు నరకయాతన పడుతుంటే ఆర్టీసి అధికారులు కాని, జిల్లా ఉన్నతాధికారులు స్పందన కరువయిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికుల పడుతున్న నరకయాతన ఎంతోకాలంగా వున్నా సంబంధిత యంత్రాంగాలకు చీమకుట్టినట్లు కూడా లేదు. ఈ నేపథ్యంలో గద్వాల పట్టణంలో బస్‌షెల్టర్లు దుస్థితి..ప్రయాణికుల వెతలపై స్పెషల్ స్టోరీ.. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పాతబస్టాండ్, సర్కార్ హాస్పిటల్, మున్సిపల్ ఆఫీస్ తదితర ప్రాంతాలలో ఆర్టీసి బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న గద్వాల పట్టణంలో నిత్యం వేలాది మంది ప్రయాణికులు గద్వాల మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. గద్వాల మీదుగా కర్నూల్, హైదరాబాద్, రాయచూర్, మక్తల్, మంత్రాలయం, అయిజ వివిధ ప్రాంతాలకు ప్రయాణికులు నిత్యం ప్రయాణిస్తుంటారు. ఆర్టీసి బస్సులు వచ్చే సమయం వరకు వేచి ఉండే ప్రయాణికులు బస్ షెల్టర్ లేక ఎండకి ఎండుతూ వానకు తడుస్తూ ప్రయాణించవలసిన పరిస్థితి నెలకొంది. ఆర్టీసీ అధికారులు ఆర్టీసీ ప్రయాణం సురక్షితం ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేయాలి, అని చెబుతున్న ఆర్టీసీ ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడంలో ఆ శాఖ అధికారులు విఫలమైనట్లు ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ప్రయాణికుల సంఖ్య పెరుగుతుంది. దానికి అనుగుణంగా గద్వాలలో పాతబస్టాండ్(విష్ణు ప్రియ హోటల్ ఎదురుగా, ఆపోలో ఫార్మసిమున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్), ప్రభుత్వ ఆసుపత్రి, ఆంధ్రబ్యాంకు ఏటిఎం(మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా), కొత్త కలెక్టరేట్, తదితర ప్రాంతాలలో బస్సు షెల్టర్ ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ప్రయాణికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గద్వాల జిల్లా ఏర్పడి పదేండ్లు కావొస్తున్న గద్వాల ఆర్టీసి అధికారులు ప్రయాణికుల కోసం బస్సు షెల్టర్ లు ముందుకు రాకపోవడంతో శోచనీయం. ప్లెక్సీ నీడనే ఆసర చేసుకుని బస్సుల కోసం నిరీక్షణ చేయాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేధన చెందుతున్నారు. గద్వాలలో ప్రయాణికులు సౌకర్యార్థం అనువైన ప్రాంతాలలో బస్ షెల్టర్ లు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రయాణికులు కోరుతున్నారు.

# అందరి భాగస్వామ్యంతో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- 2 కే రన్ లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే, మేయర్






**నిజామాబాద్‌మార్చి 07 (వుదయం ప్రతినిధి):**
అందరి భాగస్వామ్యంతో జిల్లాలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేస్తామని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నగరంలో 2 కే రన్ నిర్వహించారు. కంటేశ్వర్ బైపాస్ రోడ్డు నుంచి చేపట్టిన ఈ పరుగును కలెక్టర్ ఇలా త్రిపాఠి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, నగర మేయర్ ఉమారాణి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. కంటేశ్వర్ బైపాస్ నుండి ప్రధాన మార్గాల మీదుగా పాత ఆర్డీఓ కార్యాలయం వరకు 2 కే రన్ కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటేలా కార్యక్రమాలు అమలు చేయాలని అధికారులకు సూచించారు. అంకిత భావం, చిత్తశుద్ధితో ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో పాల్గొనే అధికారులు, సిబ్బందిని గుర్తించి ఉత్తమ అవార్డులు అందజేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. వివిధ వర్గాల ప్రజలకు పెద్ద ఎత్తున మేలు చేకూరేలా సమర్థవంతంగా కార్యక్రమాలు అమలు చేయాలని, అందరినీ భాగస్వాములు చేయాలని సూచించారు. నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు మంచి పేరు తేవాలన్నారు. వైద్య శాఖతో సమన్వయం చేసుకుని మహిళలు అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా, 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నిరోధం కోసం హెచ్.పీ.వీ వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్మికులకు ప్రయోజనం చేకూరేలా, వారి న్యాయమైన కోర్కెలు పరిష్కారం అయ్యేలా తనవంతు కృషి చేస్తానని కలెక్టర్ అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఆయా శాఖల వారీగా విస్తృత స్థాయిలో అమలు చేస్తూ నగర అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సదుపాయాలు మెరుగుపర్చేందుకు ప్రగతి ప్రణాళిక ఎంతో చక్కటి కార్యక్రమమని, అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించి చక్కటి పేరు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రవి బాబు, తహసీల్దార్ విజయ్ కాంత్ రావు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి, మార్చి 7 (వుదయం):**
కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించడం జరిగింది. మొదట మధ్యాహ్న భోజనము తయారు చేసే వంటగదిని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, వారు ఎలాంటి టెన్షన్ లేకుండా భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మంచిగా చదవాలని వారు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని ప్రోత్సహించారు. అలాగే పాఠశాలలో గల కంప్యూటర్ లాబ్ ను పరిశీలించి ఎనిమిదో తరగతి విద్యార్థులు కంప్యూటర్ లో తయారు చేసిన పోస్టర్ ను పరిశీలించారు. పాఠశాల పరిశుభ్రతను పరిశీలించి ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచించారు. అవసరమైన సౌకర్యాలను త్వరలో కల్పిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎలాంటి టెన్షన్ లేదా భయం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లాను ఉతీర్ణత లో టాప్ లో ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నలినీదేవి, ఎంఈఓ ఎల్లయ్య , గ్రామ సర్పంచ్, కార్యవర్గము, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమాన్లు, ఎంపీడీవో, గ్రామ కార్యదర్శి, గ్రామ పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులు , గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధి లో మహిళలదే కీలక పాత్ర

- తపస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు
- మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ధర్మపురి, మార్చి 07(వుదయం ప్రతినిధి):**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ధర్మపురి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు అంతర్జాతీ య మహిళా దినోత్సవ వేడుకల ను నిర్వహించారు. ఈ సందర్భం గా మండల ప్రధాన కార్యదర్శి మారంపల్లి రాజేష్ మాట్లాడుతూ మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు వృత్తి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తు న్నారని అన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంలో మహిళా శక్తి ముఖ్యమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రావులపల్లి శ్రీనివాస్,ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే

**నిజాంసాగర్, మార్చి 07 (వుదయం ప్రతినిధి):**
జుక్కల్ నియోజకవర్గం లోని పిట్లం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా డి సి హెచ్ ఎస్ తో కలిసి నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని పరిశీలించి, అందులో ఏర్పాటు చేసిన వైద్య సదుపాయాలు, పరికరాలు మరియు రోగులకు అందించే సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పిట్లం మరియు చుట్టూ పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్మించిన ఈ నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ఈ నెల చివరి వారంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆసుపత్రి ప్రారంభం అయిన తరువాత మండలంలోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు వెల్లడించారు. ఆయన వెంట స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## మహానీయులు సాక్షిగా పేరుకపోయిన చెత్త చెదారం, ముండ్ల పొదలు



**గద్వాల, మార్చి 07 (వుదయం ప్రతినిధి)**
పేరుగొప్ప .. ఊరుదిబ్బ అన్న చందంగా తయారైంది జోగులాంబ గద్వాల జిల్లా కేంద్ర ఆస్పత్రి తీరు. విద్వద్ గద్వాలగా పేరుగాంచిన గద్వాల చరిత్రను మరోతరానికి తెలుపడానికి గద్వాల సంస్థానాదీశయులు, పోరాట యోధులు, కవులు, కళాకారులు, మహానీయులను గుర్తు తెచ్చేందుకు ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఉన్న ప్రహారిగోడపై వారి చిత్రాలను చిత్రీకరించారు. కాని ప్రహారి గోడ ముండ్ల పొదలు, చెత్త పేరుకపోవడం తో మీదున్న మహానీయులు చిత్రాలు నామరూపం లేకుండా పోయాయి. చెత్తను కాని ముండ్ల పొదలను తొలగించేందుకు ఆసుపత్రి అధికారులు, మున్సిపల్ అధికారులు ఏమాత్రం ముందుకు రావడంలేదని ఆసుపత్రి రోగులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో పరిసరాల పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన-- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గద్వాల ఆసుపత్రిని అభివృద్ధి చేస్తారని ప్రజలు ఆశాభావంవ్యక్తం చేస్తున్నారు.

## దుద్దెడ అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన, మహిళా దినోత్సవ సంబరాలు



**కొండపాక మార్చి 07 (వుదయం ప్రతినిధి):**
మండల పరిధిలోని దుద్దెడ గ్రామ రెండవ అంగన్వాడి కేంద్రంలో శనివారం రోజు మహిళా దినోత్సవ ముందస్తు వేడుకతో పాటు, అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా సుమారు 6 నెలల వయసున్న శిశువులకు పాలు తాగే వయసులో నుండి వారికి ఆహారంగా ఘనపదార్థాన్ని అందించే వేడుకగ జరుపుకునే ఈ తంతులో చిన్న పిల్లలకు తల్లులకు పసుపు, కుంకుమ అందించి అన్నప్రాసన కార్యక్రమాన్ని జరుపుకున్నారు. అనంతరం మహిళా దినోత్సవశుభాకాంక్షలుతెలుపుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు .ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల తల్లులతో పాటు కనక లక్ష్మి, ఆశవర్కర్లు శ్యామల, శోభారాణి వార్డు సభ్యురాలు యశోదర, ప్రకృత, తల్లులు పాల్గొన్నారు.

## పేద వధువు వివాహానికి వెస్పోస్ ట్రస్ట్ సహాయం

హైదరాబాద్ :పేద వధువు వివాహానికి వెస్పోస్ ట్రస్ట్ రూ.54 వేల సహాయం చేసి తన దాతృత్వాన్ని చాటుకుంది .రిసాలా బజార్, బొల్లారం, సికింద్రాబాద్ నివాసి శ్రీ సిద్ధం దుర్గేష్ చారి వృత్తి రీత్యా కార్పెంటర్. ఆయనకు ముగ్గురు కుమార్తెలు. ఇద్దరు కుమార్తెల వివాహాలను అత్యంత ఆర్థిక ఇబ్బందులతో నిర్వహించారు. దురదృష్టవశాత్తు, ప్రస్తుతం ఆయనకు కాలి ఇన్ఫెక్షన్ కారణంగా తన వృత్తిని కొనసాగించలేక పోతున్నారు. ఫలితంగా కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉంది. ప్రస్తుతం వివాహం జరగబోయే మూడవ కుమార్తె గౌతమి సంపాదించే స్వల్ప ఆదాయం పైననే కుటుంబం ఆధారపడి జీవిస్తోంది. అదృష్టవశాత్తు, ఆయన మూడవ కుమార్తె కుమారి గౌతమి వివాహం ఎటువంటి కట్నం లేకుండా ఈమధ్యనే నిశ్చయ మయింది..వారి ప్రస్తుత క్లిష్టమైన ఆర్థిక పరిస్థితి కారణంగా, ఈ నిరాడంబర వివాహానికి అవసరమైన ప్రాథమిక ఖర్చులు కూడా భరించే స్థోమత వారికి లేదు! వెస్పోస్ ట్రస్ట్ గురించి తెలుసుకున్న దుర్గేష్ చారి తన కుమార్తె వివాహాన్ని గౌరవప్రదంగా నిర్వహించేందుకు ఆర్థిక సహాయం అందించమన్న అభ్యర్థన మేరకు, గౌరవ దాతల సహకారంతో, వెస్పోస్ ట్రస్ట్ తరఫున గౌరవ దాతలు నందిగామ రాధా రాణి కృష్ణమాచారి (అమెరికా నుండి ఇండియా తిరిగి వచ్చిన ఎన్నారై) మరియు వారి తల్లి కొలవెన్ను లక్ష్మీ కమల, విశ్రాంత అసిస్టెంట్ డైరెక్టర్ (హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్) తమ హైదరాబాద్ వికాసపురి నివాసంలో 54000 యాభై నాలుగు వేల రూపాయల చెక్ వధువు తండ్రి దుర్గేష్ చారి కి అందజేశారు.

# రవన్న పదో వర్ధంతి సభను జయప్రదం చేయండి

## రవన్న ఆశయ సాధనకై పోరాడుదాం
## రవన్న వర్ధతి సభ పోస్టర్ ఆవిష్కరణ



ఖమ్మం వుదయం బ్యూరోమార్చి 7 సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మాజీ రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)10వ, వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ శనివారం స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రామయ్య సివై పుల్లయ్య లు మాట్లాడుతూ కామ్రేడ్ రవన్న ప్రజా పందా బాటను నమ్మి ఆచరించాడు అతివాదా మితవాద పెడదోరనులను వ్యతిరేకించాడు ప్రతి కమ్యూనిస్టు ప్రజలతో మరింత సన్నిహితంగా అభిమాన నాయకులుగా ఎదగాలని కోరుకున్నాడు తన ప్రత్యేక కృషి ద్వారా ఎందరినో కార్యకర్తలను నాయకులను సానుభూతిపరులను తయారు చేశాడు నిత్య కృషివలుడు జీవితాన్ని విప్లవానికి సార్ధకంగా పార్టీకి దాదాపు 20 ఏళ్లకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతూ ఏజెన్సీ మైదానా ఉద్యమాన్ని సమన్వయం చేస్తూనే, నిజామాబాద్ వరంగల్ ఖమ్మం ఉభయగోదావరి జిల్లాలో భూమిలేని పేదలను కూడగట్టి పోడు భూముల పోరాటాన్ని నడిపిన మహనీయుడనీ వారు అన్నారు. కార్యకర్తలను ఉద్యమాన్ని రక్షించే కృషిలో అలుపు లేకుండా వెనక ముందు చూడకుండా నిలిచాడనీ కొనియాడారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యునిగా రెండు దశాబ్దలకు పైగా పనిచేశాడు. 2016 మార్చి 9వ తేదీన బ్రెయిన్ స్ట్రోక్ కు గురై చనిపోయారు చనిపోయేనాటికి రవన్న వయుసు సరిగ్గా 68 సంవత్సరాలు కామ్రేడ్ రవన్న ఏ ఆశయ సాధన కోసం తన జీవితాన్ని విప్లవానికి అర్పించాడు తాను ఆశించిన సోషలిస్టు సమాజ స్వప్నం నూతన ప్రజాస్వామిక ఆశయం ఉన్నతమైనది, తన ఆశయ సాధన కోసం సాధించాల్సిన కర్తవ్యం మిగిలే ఉంది. దానిని పరిపుష్టి చేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వారుఈసందర్భంగా గుర్తు చేశారు. కామ్రేడ్ రవన్న పదవ వర్ధంతి సభను ఈ నెల 10న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని దానిని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు




ఈరోజు అర్ధరాత్రి కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పద్మా నగర్ లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, 17,35 డివిజన్ పద్మ నగర్ ఏరియా శాఖ కార్యదర్శి గంజి నాగరాజు శాఖ సభ్యులు మిరియాల శ్రీవాణి, లలిత యాదమ్మ తదితరులు.

# 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి...




ఖమ్మంవుదయం బ్యూరో మార్చి – 07:పట్టణంలో పరిశుభ్రతను మెరుగుపరచి, ప్రజలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం వైరా, కొణిజర్ల, మండలాలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విస్తృతంగా పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వైరా మండలం కేంద్రంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డా. కాపా చంద్రకళ, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఆంగన్‌వాడీ కేంద్రాలు, వార్డులలో పేరుకపోయిన చెత్త, పిచ్చి మొక్కలు, రోడ్డు ప్రక్కన డ్రెయినేజీ మురుగు తొలగించే పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. శిధిలావస్థలో ఉన్న అంగన్ వాడీ కేంద్రం కు నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వైరాలో 100 పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ, పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సులభంగా, సమర్థవంతంగా వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నూతన హెల్త్ కమ్యూనిటీ సెంటర్ అందుబాటులోకి వస్తే, పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ప్రజాప్రతినిధులు సమన్వయం తో ఒక సవాలుగా స్వీకరించి విజయవంతం చేయాలని అన్నారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇప్పటివరకు గుర్తించిన అంశాలను ఈ కార్యక్రమంలో పూర్తయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమం ద్వారా 99 రోజులకు ముందు, 99 రోజుల తర్వాత ఖచ్చితమైన ప్రత్యేక మార్పు కనబడే విధంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. కలెక్టర్ తన పర్యటనలో కొనిజర్ల మండలం పెద్దగోపతి లో పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి వెల్పుల విజేత, తహసీల్దార్లు సురేష్, అరుణ ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య లక్ష్మి పథకం పై అవగాహన



మధిర, మార్చి 7, వుదయం ప్రతినిధి,సమగ్ర శిశు అభివృద్ధి సేవలు సూపర్వైజర్ జ్యోతి కుమారి ఆధ్వర్యంలో మధిర మండలం మధిర1 సెక్టార్ పరిధిలోని ఆర్సీఎం చర్చి రోడ్ అంగన్వాడి సెంటర్ లో మధిర మున్సిపాలిటీ 21వ వార్డు కౌన్సిలర్ రంగా రూప శ్రీనివాస్ సమక్షంలో గర్భిణి బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు తల్లులకు సమగ్ర శిశు అభివృద్ధి సేవలు గురించి వివరంగా అవగాహన కల్పించడం జరిగినది.గర్భిణీ బాలింతలు తప్పకుండా అంగన్వాడి కేంద్రంలో ఒక పూట సంపూర్ణ భోజనం తినవలసిందిగా కోరారు. 3,6సంవత్సరాల పిల్లలను తప్పకుండా అంగన్వాడీ కేంద్రంలోకి పంపవలసిందిగా అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ అధ్యక్షులు కోట నాగరాజు,నేరెళ్ల శ్రీనివాసరావు,అంగన్వాడి టీచర్లు మాడుగుల ప్రశాంతి,ఆదిరాజు విజయలక్ష్మి,ఆశావర్కర్ జ్యోతి, వివో ప్రతినిధి యమల రత్నకుమారి,గర్భిణీలు బాలింతలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఊపిరితిత్తుల సంరక్షణే ఆరోగ్యం డాక్టర్ కాట్రగడ్డ యమున

## సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందిస్తాం – బ్యాంక్ ఎంప్లాయ్ కె.రమేష్
## వచ్చే బడ్జెట్లో ఆరోగ్య రంగానికి ఎక్కువ నిధులు కేటాయించాలి – నున్నా నాగేశ్వరరావు




ఖమ్మం వుదయం బ్యూరో మార్చి 7ఆరోగ్య సంరక్షణ కోసం డాక్టర్లు ఇచ్చే సలహాలను పాటించి ఆచరణలో పెడితేనే మనిషి జీవనశైలి దృఢంగా వుంటుంది అని నగర ప్రముఖులు డాక్టర్ కాట్రగడ్డ యమున, నున్నా నాగేశ్వరరావు, కె.రమేష్ పేర్కొన్నారు. శనివారం నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా మంచికంటి పంక్షన్ హాల్ లో ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతంగా జరిగింది. ఃఎఐ మరియు అఖఓ పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల శనివారం జరుగుతున్న నేపథ్యంలో శనివారం నాలుగు వందల పేషెంట్లకు బిపి, షుగర్, మూర్ఛ పేషెంట్లకు నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. ప్రముఖ ఛాతీ వైద్య నిపుణులు కాంట్రగడ్డ యమున పలువురు పేషెంట్లకు ఇఅఉ , ఖఈఉ టెస్ట్ లు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఊపిరితిత్తుల సంరక్షణే ఆరోగ్యానికి నిలువుటద్దం అని తెలిపారు. రెగ్యులర్ గా సమతుల్య ఆహారం తీసుకోవడం అవకాశం ఉంది అని తెలిపారు. సిగరెట్లు, మద్యం తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలి అని కోరారు. ప్రముఖ బ్యాంక్ ఎంప్లాయ్ కె.రమేష్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రతి నెలా పేదలకు ఉపయోగపడే విధంగా మెడికల్ క్యాంపు నిర్వహించడం గొప్ప విషయం అని కొనియాడారు. తమ కుటుంబ నుంచి ఒక నెలకు సరిపడా మందులకు అయి ఖర్చును అందజేస్తామని హామీ ఇచ్చారు. అఖఓ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపుతున్నారు అని ఆరోపించారు. వచ్చే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఆరోగ్య రంగానికి నిధులు ఎక్కువ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీ గా వున్న పోస్ట్ లు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలు ప్రయివేట్ ఆస్పత్రిలో జాయిన్ అయితే వాళ్ల ఆర్థికంగా చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రముఖ డాక్టర్లు సి భారవి, పి సుబ్బారావు, జెట్ల రంగారావు, అడపా జయశ్రీ, వినుషా ఆధ్వర్యంలో ఉచితంగా టెస్ట్ లు అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన,ప్రగతి ప్రణాళికలో పరిశుభ్రతకు పెద్దపీట.




మధిర మార్చి 7, వుదయం ప్రతినిధి,ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఖమ్మంపాడు గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ఆదర్శ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బట్టా అంజన్ బాబు పాలకవర్గం, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో శనివారం యుపిఎస్ ఖమ్మంపాడు పాఠశాల ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమం ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను శుభ్రపరిచి,విద్యార్థుల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. పరిశుభ్రమైన వాతావరణంలోనే మంచి విద్యాభివృద్ధి సాధ్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రెటరీ తాల్లూరి అర్చన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.వి. సత్యనారాయణ,ఉపాధ్యాయులు పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాన్ని విజయవంతంచేశారు. గ్రామాభివృద్ధి మరియు స్వచ్ఛత కోసం అందరూ కలిసి పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.

# కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహన సదస్సు



మధిర, మార్చి 7,వుదయం ప్రతినిధి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందు విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించుటకు టాస్క్ స్టూడెంట్ టాస్క్ స్టూడెంట్ ఎంటర్ప్రెన్యూర్షిప్,ఇంటర్న్షిప్ ఇనిషియేటివ్ 2026కార్యక్రమంలో భాగంగా టాస్క్ సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సాఫ్ట్ స్కిల్స్ కోఆర్డినేటర్ మార్క్ లూయిస్ హోర్న్ విద్యార్థులు సంభాషణా నైపుణ్యాన్ని ఎలా పెంపొందించుకోవాలి, కమ్యూనికేషన్ స్కిల్స్ ఉత్తమ జీవితానికి,భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను ఎలా ప్రభావితం చేస్తాయి అనే విషయాన్ని కూలంకషంగా వివరించడం జరిగింది. విద్యార్థులకు ప్రణాళికాబద్ధంగా వివిధ కోర్సుల (ఇంటర్నెట్ సర్టిఫికెట్ కోర్స్) ద్వారా నైపుణ్యాల్ని పెంపొందిస్తామని విద్యార్థులందరూ అందులో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యం.రవీంద్రారెడ్డి ప్రసంగిస్తూ కళాశాలలో విద్యతోపాటు ఇతర నైపుణ్యాలను కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంచడానికి పలు రకాల కార్యక్రమాలనునిర్వహిస్తున్నామని వీటిని వినియోగించుకొని. విద్యార్థులందరూ చక్కటి ఉద్యోగ అవకాశాలను భవిష్యత్తులో పొందగలరని ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.అరుణ,కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఇందిర,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.సుజాత, అధ్యాపకులు డాక్టర్ కే.రామకృష్ణ ,డాక్టర్ వేమూ నాగరాజు,వెంకటేష్ , పి.లక్ష్మీనారాయణ,పి శ్రీనివాసరావు,ఇమ్రాన్,ఎస్ . జ్యోతి,ఎం.హారిక,బి.మాధురి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# శివాజీ జయంతి ర్యాలీపై సుమోటో కేసులు నమోదు చేయడం అన్యాయం

## చత్రపతి శివాజీ విగ్రహ కమిటీ చైర్మన్ కన్నెబోయిన ఐలయ్య యాదవ్



జయశంకర్ భూపాలపల్లి మార్చి 07(వుదయం జిల్లా ప్రతినిధి)కాటారం మండల కేంద్రంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ ఉత్సవ కమిటీ వ్యక్తులపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయడంపై చత్రపతి శివాజీ విగ్రహ కమిటీ మహాదేవపూర్ మండల చైర్మన్ కన్నెబోయిన ఐలయ్య యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు ఫిబ్రవరి 19న ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం నుండి జాతీయ రహదారి మీదుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. శోభాయాత్రగా సాగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు, సామాజిక వర్గ ప్రతినిధులు పాల్గొన్నారు. అయితే, ఈ ర్యాలీకి సంబంధించి పోలీసులు తాజాగా సుమోటోగా కేసు నమోదు చేయడం ఏంటి అని ఆవేదన వ్యక్తం చేశారు హిందూ ధర్మ పరిరక్షకుడు శివాజీ మహారాజ్ జయంతిని శాంతియుతంగా జరుపుకోవడం తప్పా అని ప్రశ్నించారు. మహనీయునికి సంబంధించిన శోభయాత్ర చేసే క్రమంలో పోలీసులు ఈ విధంగా కేసులు నమోదు చేయడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించిన శోభాయాత్రపై పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించడం సరికాదని ఆయన మండిపడ్డారు. తక్షణమే ఉత్సవ కమిటీ వ్యక్తులపై నమోదు చేసిన సుమోటో కేసులను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## బొట్ల చక్రపాణి




హనుమకొండ, మార్చి 07 (వుదయం ప్రతినిధి) :గత ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను ఈ అసెంబ్లీ సమావేశాలలో అమలు చేయకపోతే సంఘ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు బొట్ల చక్రపాణి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సుందరయ్య భవన్లో సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ సాంబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చక్రపాణి పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి నెల ఐదో తారీకు లోపు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇస్తామని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని, జీతాల పెంపుదల ఉద్యోగ భద్రత ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీలు నీటిముట్టలయ్యాయని ఆయన విమర్శించారు. గత మూడు నెలల నుండి జీతాలు రాక కార్మికులు అర్ధ ఆకలితో అలమటిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె రామన్న మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 9న ఎంపీడీవో ఆఫీస్ ల ముందు ధర్నాలు, 12 నుండి 14 వరకు ఎమ్మెల్యేల కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించి, వినతి పత్రాలు ఇస్తున్నట్లు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు గాదె కుమారస్వామి గాజుల. సమ్మయ్య, కుమ్మరి స్వామి బండి చంద్రకళ కుమ్మరి.సరోజ , గాజుల. అహల్య తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఏదైనా సాధించగలం అనే నమ్మకం విద్యార్థుల్లో ఉండాలి.

## ప్రధానోపాధ్యాయురాలు ఎంఎం రాజకుమారి,సర్పంచ్ శ్రీనివాసరావు



మధిర, మార్చి 7 ,వుదయం ప్రతినిధి: విద్యార్థుకు జీవితంలో ఏదైనా సాధించగలమని నమ్మకం ఉంటే తప్పకుండా విజయం సాధించగలరని దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎంఎం రాజకుమారి అన్నారు. శనివారం దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్కూల్ టీచర్లు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి, మాట్లాడుతూ విద్యార్థులు నెలరోజులు మొబైల్,సోషల్ మీడియా వాడవద్దని ఇచ్చిన సమయంలో పరీక్షలు పూర్తిగా రాయటం ప్రాక్టీస్ చేసుకోవాలని పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని అన్నారు. ఎంపీసీ,బైపిసి గ్రూపులే కాకుండా వృత్తి విద్యా నైపుణ్య కోర్సులు కూడా చదువుకుంటే భవిష్యత్తులో రాణించే అవకాశం ఉంటుందని సూచించారు. రాబోయే కాలంలో ఏఐ టెక్నాలజీతో విద్యార్థులకు బోధించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలని,పదవ తరగతి ఫలితాల్లో మంచి జీపీఏ సాధించాలని గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని దెందుకూరు సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు అన్నారు. దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వీడ్కోలు సమావేశానికి హాజరైన సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ,పది ఫలితాలు విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ,విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ,ఇష్టపడి చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులుతీసుకురావాలన్నారు. ఉపాధ్యాయుల ఏర్పాటు చేసిన ఫేర్వెల్ డే సెలబ్రేషన్ లో పాఠశాలలో వివిధ తరగతుల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు,ఉపాధ్యాయ బృందము,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై ప్రత్యేక శ్రద్ధతో ముందుకు

## సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్

జయశంకర్ భూపాలపల్లి మార్చి 07(వుదయం జిల్లా ప్రతినిధి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై పెద్దంపేట గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పెద్దంపేట గ్రామ సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్ అన్నారు శనివారం ప్రజాపాలన– ప్రగతి– 99 రోజులు ప్రణాళికలో భాగంగా పాఠశాల మరియు అంగన్వాడీ సెంటర్లలో, రహదారులపై పరిసరాలను పరిశుభ్రం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజా సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ కార్యదర్శి,సృజన్,గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# తాడ్వాయి?నేలమర్రి డబుల్ రోడ్డు విస్తరణకు రూ.24 కోట్లు

కోదాడ:మార్చి 7(వుదయం) ఔఊ?9 నుండి నేలమర్రి వరకు డబుల్ రోడ్డు విస్తరణ పనులకు రూ. 24 కోట్లు మంజూరు చేయడం హర్షణీయమని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తక్కెలపాటి సాయి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ రహదారి అభివృద్ధితో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించడం వల్ల తాడ్వాయి, వెంకట్రామపురం, నేలమర్రి ప్రాంతాల మధ్య రాకపోకలు సులభమవడంతో పాటు ప్రమాదాలు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రహదారి విస్తరణకు సహకరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





**కామారెడ్డి, మార్చి 7 (వుదయం):**
పట్టణంలోని ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఆర్కే, ఎస్సార్కే, వీఆర్కే జూనియర్, డిగ్రీ, పీజీ కాలేజీల ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి – శ్రీనివాస్, అతిథులుగా తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ విద్యావర్ధిని, విశిష్ట అతిథులుగా వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి–స్వామి, కౌన్సిలర్ సుజిత – భరత్, డాక్టర్ కిరణ్మయి, కళాశాల సీఈవో జైపాల్ రెడ్డి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, భారతదేశంలో మహిళలకు ఎంతో గౌరవమైనటువంటి ప్రాధాన్యత ఉంటుందని అంతర్జాతీయ మహిళా దినోత్సవంహొప్రతి సంవత్సరంహొమార్చి 8నహొప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని ఇది మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ సాధనలను, మహిళల హక్కులను గౌరవించడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక ప్రతి మహిళను గౌరవించడం ప్రతి మహిళను మాతృ సమానురాలుగా గుర్తించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఎక్కడ అయితే మహిళలు పూజింపబడతారో, గౌరవింపబడతారో అక్కడ సమస్త దేవతలు కొలువుంటారని తెలపడం జరిగింది. అదే విధంగా కళాశాలలో మహిళా సాధికారత అనే అంశంపై ఇచ్చిన ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో గెలిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్ణిమ, శ్రీవాణి, మహిళ అధ్యాపకులు, సిబ్బంది, డీన్ నవీన్ కుమార్, ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి, గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్స్, ఏవో, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలి

- చదువుతో పాటు నైపుణ్యాలు పెంచుకోవాలి
- మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి



**ధర్మపురి, మార్చి0 7 (వుదయం ప్రతినిధి):**
ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థినులు కేవలం చదువుకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ రాణించాలని ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి పిలుపునిచ్చా రు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని లింబగిరి ఉన్నత పాఠశాలలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడు తూ మహిళలకు సహజంగా ఓర్పు, సాహసం, కుటుంబ బాధ్యత లను మోయగల శక్తి ఉంటుందని, అది భగవంతుడు ఇచ్చిన వరమని పేర్కొన్నారు. నేటి సమాజంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా మహిళ లు తమ స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ ముందుకు సాగుతున్నా రని కొనియాడారు. విద్యార్థినులు ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువును మధ్యలోనే ఆపకుండా తల్లిదండ్రు ల కష్టాన్ని గుర్తించి పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. పోటీ తత్వా న్ని అలవర్చుకుని సమాజంలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిప ల్ కౌన్సిలర్లు సంగనభట్ల సంతోషి, జక్క పద్మ, వీరవెల్లి నాగలక్ష్మి, జంజీరిజాని. సువర్ణ, చుక్క. సంధ్య, పాఠశాల ప్రిన్సిపాల్ సంభంకాడి. రమేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**– మున్సిపల్ చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత**




**దుబ్బాక, మార్చి0 7(వుదయం ప్రతినిధి):**
ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దుబ్బాక మునిసిపల్ చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత అన్నారు. ప్రజా పాలనా – ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం దుబ్బాక మునిసిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని మహిళా ఉద్యోగులను, మెప్మా ఆర్పీలను, మహిళా పోలీస్ సిబ్బంది, దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళ అధ్యాపకులను పాలకవర్గం శాలువాతో సన్మానించింది. అనంతరం వారికి ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రమేష్ కుమార్, పురపాలిక వైస్ చైర్మన్ ఆస సులోచన, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భవాని, మెప్మా సిఓ రేణుక, పలువురు కౌన్సిలర్లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు అన్ని వార్డుల్లోని మురుగు కాలువల్లో వ్యర్థాల తొలగింపు, రహదారుల పక్కన పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించడం వంటి కార్యక్రమాలను ఆయా వార్డుల కౌన్సిలర్లు చేపట్టారు. పదో వార్డులో సిసి రహదారి నిర్మాణ పనులకు చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత, కమిషనర్ రమేష్ కుమార్, వార్డు కౌన్సిలర్ బడుగు రాజు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.

# మహిళా సాధికారతతోనే అభ్యుదయం

- కమలాపూర్‌లో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు



**ధర్మపురి, మార్చి0 7(వుదయం ప్రతినిధి):**
మహిళలకు గౌరవం ఇవ్వడంతో పాటు స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కల్పించినప్పుడే అభ్యు దయ సమాజం సాధ్యమవుతుందని మండలంలోని కమలాపూర్ గ్రామ సర్పంచ్ కుమ్మరి తిరుపతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కమలాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, మహిళామణులను సర్పంచ్, పాలక మండలి సభ్యులు శాలువాలతో సన్మానించారు. సన్మానితులలో గజెల్లి సునీత, భోజనపు శ్రీలత, ఎడ్ల సుజాత, బొల్లం సత్యగంగ, పులి సమత, చెన్నోజి వెంకటమ్మ, తోడేటి సంపూర్ణ, మడుగు గంగజల, ఉయ్యాల రజిత, చిట్యాల గంగలక్ష్మి, గర్వందుల సంజన, చిట్యాల లక్ష్మి, గర్వందుల చిలుకవ్వ, లింగంపల్లి రాజవ్వ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మ్యాన పవన్ మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళల త్యాగాలు, కృషిని స్మరించుకునేం దుకే ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కటకం లక్ష్మణ్, వార్డు సభ్యులు నేరేళ్ల రమేష్ గౌడ్,
ఒడ్డేటి కరుణాకర్, మిల్కురి సుజాత, ఉపాధ్యాయులు నూనావత్ రాజేష్, గజెల్లి సునీత, సంద వెంకటేష్, గ్రామ పెద్దలు ఒడ్డేటి శంకరయ్య, పంచాయతీ సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మనం మారుదాం పట్టణాన్ని మార్చుదాం

**– మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్**



**సిద్దిపేట, మార్చి0 7(వుదయం ప్రతినిధి):**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా సిద్దిపేట పట్టణంలోని ఎర్ర చెరువు వద్ద మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి చెరువు నీటిలో ఉన్న ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు తదితర వ్యర్థాలను తొలగించారు. అలాగే చెరువు కట్టపై పెరిగిన పిచ్చి మొక్కలు, చీడు, గడ్డిని కూడా తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ అశ్రిత్ కుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు చెరువు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెరువు కట్టపై ఉన్న ప్లాస్టిక్ కవర్లు, ఎండుటాకులను స్వయంగా చీపురు పట్టి ఊడ్చి చెత్త వాహనంలో వేయడం ద్వారా సిబ్బందికి ఆదర్శంగా నిలిచారు. మున్సిపల్ సిబ్బంది కూడా గుంపులుగా ఏర్పడి పారిశుద్ధ్య పనులను చేపట్టారు. పట్టణ ప్రజలు తమ ఇళ్లలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ చెత్త వాహనానికి అందజేయాలని ఆయన సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని హెచ్చరించారు. పట్టణంలో ఎక్కువ మంది ప్రజలు చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందజేస్తున్నప్పటికీ, కొందరు అవగాహన లేని కారణంగా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి జరిమానాలు విధిస్తామని తెలిపారు. మనలో మార్పు వస్తేనే పట్టణంలో మార్పు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, బందారం రాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా పట్టణంలోని మిలన్ గార్డెన్ వద్ద కమిషనర్ అశ్రిత్ కుమార్ సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు.

# విద్యార్థుల ప్రతిభకు వేదికగా సాంస్కృతిక వేడుకలు

**ఆంగ్లో వేదిక్ పాఠశాలలో సాంస్కృతిక సంబరాలు**
**విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాలు అవసరం డీఈఓ కె. రాము**

**ధర్మపురి, మార్చి07 (వుదయం ప్రతినిధి):**
పట్టణంలోని ఆంగ్లో వేదిక్ కన్వెంట్ హై స్కూల్ ఆధ్వర్యంలో సాంస్కృ తిక దినోత్సవాన్ని శనివారం బస్ స్టాండ్ సమీపంలోని మినీ టిటిడి హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, ఎంఈఓ సీతా లక్ష్మీ హాజ రయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యతో పాటు సాంస్కృతిక, సహపాఠ్య కార్యక్ర మాలు విద్యార్థుల సమగ్ర అభివృ ద్ధికి అవసరమని పేర్కొన్నారు. అనంతరం ఎంఈఓ మాట్లాడు తూ విద్యార్థుల ప్రతిభను అభినం దించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు నృత్యాలు, పాటలు, సాం స్కృతిక ప్రదర్శనలతో ప్రేక్ష కులను అలరించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల కరస్పాండెంట్ సంఘనబట్ల. దినేష్, ప్రిన్సిపాల్ తోట. శంకర్, డైరెక్టర్ జి. శ్రీనివాస్, అసో సియేట్ డైరెక్టర్ సంఘనబట్ల. సంతోషి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ♦ జిల్లా కలెక్టర్ కె. హరిత.
- ♦ అపరిశుభ్రత పై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్.
- ♦ స్వయంగా చీపురు పట్టి శుభ్రం చేసిన కలెక్టర్.



**ఆసిఫాబాద్, మార్చి 7 (వుదయం ప్రతినిధి )**
కోమురం భీం అసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత వైద్యాధికారులను ఆదేశించారు. వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించి, రోగులకు సమయానికి చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు మరియు వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రుల్లో పరిశుభ్రత, మందుల లభ్యత, వైద్యుల హాజరు వంటి అంశాలపై అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.
జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కలెక్టర్ పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా చీపురు పట్టి శుభ్రం చేశారు.



## మహిళలను గౌరవిద్దాం.. సమాన హక్కులు కల్పిద్దాం

- జిల్లా వైద్యాధికారిని డాక్టర్ వీ.సుజాత
- అనేక రంగాల్లో రాణిస్తున్న మహిళలు
- జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**నెల్లూరు (వుదయం ప్రతినిధి) మార్చి 7వ తేదీ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో డిఎం.హెచ్ఓ డాక్టర్ వి. సుజాత మాట్లాడుతూ మహిళల సాధికారత, సమాన హక్కులు మరియు సమాజంలో మహిళల పాత్రను గుర్తుచేసుకునే ప్రత్యేకమైన రోజు అని అన్నారు. మహిళలు కుటుంబం, సమాజం, విద్య, విజ్ఞానం, రాజకీయాలు వంటి అనేక రంగాల్లో గొప్ప సేవలు చేస్తున్నారని, తల్లి, అక్క, చెల్లి, గురువు వంటి అనేక పాత్రల్లో మహిళలు మన జీవితాన్ని మార్గనిర్దేశం చేస్తారని, ఈ రోజు మహిళల కష్టాన్ని గౌరవించడం, వారికి సమాన అవకాశాలు ఇవ్వడం మరియు మహిళా సాధికారతను ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. మహిళలను గౌరవించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం పిఎంపి, రూడ్స్ ఆధ్వర్యంలో జిల్లా డిఎం అండి ఇచ్చివో అధికారిని డాక్టర్ సుజాతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, జిల్లా పీ.హెచ్.పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, పివి. రమణయ్య, యు. శేఖర్, ఎన్. ప్రసాద్, సి. వీరయ్య, యు. రామదాసు, జి. జగన్ మోహన్ రావు, సి. సాయి మురళి, కె. సుభాష్ చంద్రబోస్,యన్. మాలిని, టి. శంకరమ్మ పి. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



## మేకపాటి వారిని విమర్శించే స్థాయి మీది కాదు

**ఆత్మకూరు రూరల్ మర్రిపాడు (వుదయం ప్రతినిధి) మార్చి ఏడవ తేదీ** ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని మాజీ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజ మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి టిడిపి పార్టీకి లేదని మర్రిపాడు మండలం వైఎస్ఆర్సిపి నాయకులు విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో టీడీపీ పార్టీయే లేదుని. నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజ మోహన్ రెడ్డిని, వారి కుటుంబాన్ని విమర్శించే స్థాయి నిన్న మీడియా సమావేశంలో మాట్లాడిన ఏ నాయకుడికి లేదని వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మర్రిపాడులోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్ట నియోజకవర్గాలైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలకు మేకపాటి కుటుంబం ఎంత మేలు. చేకూర్చిందో ప్రతి ఒక్కరికి తెలుసునని, అలాంటి కుటుంబంపై నిన్న టీడీపీ నాయకులమని చెప్పుకుంటూ విమర్శలు చేసిన నాయకులకు ఎలాంటి అర్హత లేదన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో మూడు దశాబ్దాల క్రితం టీడీపీ గెలిచిందని, మళ్లీ ఇప్పుడు ఏదో గాలి వాటం మీద మళ్లీ అతి తక్కువ మెజారిటితో గెలిచారని, అయితే ఇప్పుడు మీ పక్కనున్న, మీడియా సమావేశంలో మాట్లాడిన ఏ ఒక్కరూ కూడా నిజమైన టీడీపీ వారు కాదన్న విషయం అందరికి తెలుసున్నారు. మర్రిపాడు మండలం మొత్తం మీద ఉండేది వైఎస్సార్సీపీ, కాంగ్రెస్ నేతలేనని, మేకపాటి వారి గురించి మాట్లాడిన వారందరూ ఆ కుటుంబం పెట్టిన రాజకీయ బిక్షతోనే పైకొచ్చిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఒక మాజీ పార్లమెంట్ సభ్యునిగా మెట్ట నియోజకవర్గాలైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో విద్యాభివృద్ధికి ఎంత కృషి చేశారు.

ఉదయగిరిలో కళాశాల, మర్రిపాడులో కెజిబివి ఇలా వారి స్వంత నిధులతో ఇక్కడి వారందరూ బాగా చదవాలని ఆశయంతో కష్టపడ్డారని, అలాంటి కుటుంబంపై డాక్యుమెంటరీ తీసి విడుదల చేస్తామన్న టీడీపీ నాయకులు 10-15 రోజుల్లో విడుదల చేయాలని, లేకుంటే మేము వెబ్ సిరీస్ లు విడుదల చేస్తామని, అయితే మా విక్రమ్ రెడ్డి ఇలాంటి వాటిని ప్రోత్సహించరని, వారికి కావాల్సింది. నియోజకవర్గ అభివృద్ధి. మెట్ట ప్రాంత ప్రజల సంక్షేమమేనన్నారు. సంగం, మర్రిపాడు ఇసుక కొండల మాయం విషయం వైఎస్సార్సీపీ వాళ్లదేనన్నారని, అయితే దీనిపై ఎక్కడికొచ్చి ప్రమాణం చేసేందుకు మేము సిద్దంగా ఉన్నామని, అచ్చమాంబ గుడిలో అయినా, శ్రీకాళహస్తి గుడిలో అయిన ప్రమాణం చేసేందుకు సిద్ధమని, మీరు సిద్ధంగా ఉన్నారా అని సవాల్ చేశారు. రాజకీయాల్లో విమర్శలు సాధారణమని అయితే స్థాయికి తగ్గట్టుగానే విమర్శలు చేయాలని, స్థాయిని మించి విమర్శలు చేయవద్దని అన్నారు. ఈ మీడియా సమావేశంలో మర్రిపాడు వైఎస్సార్సీపీ కన్వీనర్ చెన్ను వెంకటేశ్వరరెడ్డి, గంగవరపు శ్రీనివాసులునాయుడు, బొర్రా సుబ్బిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాయుడు హజరత్ రెడ్డి, చంద్రా నారాయణ స్వామి, చల్లా వెంకటేశ్వర్లు, ప్రతాప్ రెడ్డి, ప్రసాద్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.



## మహిళల సంక్షేమమే కూటమి ధ్యేయం

### రూ.8 వేలు విలువ చేసే ఇస్త్రీ పెట్టెను అందజేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ మార్చి 7 వుదయం న్యూస్ బ్యూరో :-** మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించి వారి సంక్షేమానికి తమ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్‌కు చెందిన పుసుపులేటి వీరభద్రంకు జీవనోపాధి నిమిత్తం రూ.8.వేల విలువ చేసే ఇస్త్రీ పెట్టెను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి ఉచితంగా శనివారం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలన్నదే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారికి తన సొంత నిధులతో సహాయాన్ని అందిస్తున్నానని అన్నారు. డ్వాక్రా సంఘాల వ్యవస్థను రాష్ట్రంలో అమలు చేసి మహిళలకు ఆర్థిక స్వేచ్ఛను కల్పించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిదేనని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు మరిన్ని వర్గాలను తమ ప్రభుత్వం ప్రకటించడానికి సిద్ధంగా ఉందన్నారు.

ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందచేయడమే కాకుండా, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. జనసేన తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమానికి అదనంగా ఎమ్మెల్యే గద్దె రామమోమన్ కూడ తన సొంత నిధులతో తన స్థాయిలో స్వయం ఉపాధి కొరకు కొన్ని పరికరాలను పంపిణీ చుయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ కరీమ్, హరిప్రసాద్, నిస్సార్ ఉమ్రి, హతావుల్లా, వాహిద్, అశోక్, నడికుప్పల రవి, ఆనంద్, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న
- విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు రోడ్డులో ప్రజా దర్బార్
- ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఆయా సమస్యల పరిష్కారానికి కృషి

**విజయవాడ మార్చి 7 వుదయం న్యూస్ బ్యూరో :-** రాష్ట్రంలో పాలన సాగిస్తున్న టిడిపి, బిజేపి, జనసేన కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు రోడ్డులో పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యాక్రమాన్ని శనివారం నిర్వహించారు. అధికారులు, టిడిపి నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు ప్రజల నుంచి నేరుగా విజ్ఞాపనలు స్వీకరించి ఆయా సమస్యల పరిష్కారంకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న స్వయంగా ప్రజల నుంచి సమస్యలతో కూడిన వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ.. పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చొరవతో పశ్చిమ నియోజకవర్గంలో ప్రజల ముంగిట్లోకే ప్రజా ప్రభుత్వం వచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో పార్టీ అధిష్టానం సూచనలతో నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలోనూ ప్రజా దర్బార్ కార్యక్రమాలను ఎంపీ కేశినేని శివనాథ్ ఏర్పాటు చేయించి అన్ని విభాగాలకు చెందిన అధికారులను ప్రజల వద్దకే తీసుకువస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఆయా సమస్యల పరిష్కారంకు కృషి చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం టిడిపి ప్రభుత్వంలోనే సాధ్యమని ప్రజా దర్బార్‌లు రుజువు చేస్తున్నాయన్నారు.

కార్యక్రమంలో 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి చంటి , ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యదర్శి పిల్లా శీను, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సోలంకి రాజు, ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు కామా దేవరాజ్, పేటేటి రాజమోహన్, మైలపల్లి రాజు, టిడిపి సీనియర్ నాయకులు పీత బుజ్జి బంక నాగమణి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, 50 డివిజన్ అధ్యక్షురాలు కొప్పుల అరుణ శ్రీ , డివిజన్ ప్రధాన కార్యదర్శి కాళ్ళ ఈశ్వరరావు , కో క్లస్టర్ కొప్పుల గంగాధర్ రెడ్డి , బూత్ కన్వీనర్ వీర్ల వాసు యాదవ్, డివిజన్ కమిటీ నాయకులు కండుబోతు శ్రీను , యూనిట్ ఇంచార్జ్ నాగిరి కంటి రమాదేవి, 144బూత్ కన్వీనర్ షేక్ మోబినా ,142బూత్ కన్వీనర్ పీత మోహన్ రావు, కొండపు బుజ్జి , వాణిజ్య విభాగం నాయకులు ధనేకుల నాని , తెలుగుయువత అధ్యక్షుడు మాధవ, ఐటీడీపి అధ్యక్షులు చైతన్య



, ప్రధాన కార్యదర్శి రమేష్, శంకర్ యాదవ్, పశ్చిమ నియోజకవర్గం తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి పితాని పద్మ ,టిఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ యర్రంశెట్టి పద్మ, కోడెబోయిన స్రవంతి , పుప్పాల దుర్గ మల్లేశ్వరి , పట్నాల భార్గవి, ఐ టి డి పి నాయకురాలు ప్రియాంక , కామాక్షి, 52 డివిజన్ ప్రెసిడెంట్ ఈగల్ సాంబ , 53 డివిజన్ ప్రెసి డెంట్ నందే విజయలక్ష్మి, 49 డివిజన్ ప్రెసిడెంట్ బదుగు వెంకన్న, 51 డివిజన్ ప్రెసిడెంట్ కుంచం దుర్గారావు, బాలకృష్ణ , విజయ్ , శ్రీనివాస రావు, బోస్ బాబు, నమ్మి బాను , వడ్డాది రమణ, వడ్డాది నరేష్ , భోగవల్లి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.




## ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహజమైన ఆహారం తీసుకోవాలి

- ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు గద్దె అనురాధ
- క్యాన్సర్‌పై అవగాహన
- విద్యార్థినులతో రాంప్ వాక్

**విజయవాడ మార్చి 7 న్యూస్ బ్యూరో :-** రూట్స్ ఫౌండేషన్ మరియు ఏఓఐ (అమెరికన్ అంకాలజీ ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సిద్ధార్థ మహిళా కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు పాల్గొని ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన కల్పించే ఉద్దేశంతో రాంప్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమం రూట్స్ హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ పోలవరపు విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు గద్దె అనురాధ మాట్లాడుతూ ప్రస్తుతం ఆహార అలవాట్లలో వచ్చిన మార్పులు, కూరగాయలు , ఇతర ఆహార పదార్థాల్లో అధికంగా ఉపయోగిస్తున్న రసాయన ఎరువులు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహజమైన ఆహారం, తాజా కూరగాయలు, పండ్లు తీసుకోవడం అవసరమని సూచించారు. కొన్ని రకాల క్యాన్సర్ల నివారణ కోసం ప్రభుత్వం వ్యాక్సిన్ కార్యక్రమాలు కూడా అమలు చేస్తోందని తెలిపారు. ప్రముఖ నటి అంజెలినా జోలీ క్యాన్సర్ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి తీసుకున్న నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్‌పై అవగాహన పెంచిందని ఉదాహరణగా చెప్పారు. క్యాన్సర్ అనేది భయపడాల్సిన వ్యాధి కాదని, ముందుగా గుర్తిస్తే చికిత్స ద్వారా నయం కావచ్చని వైద్యులు వివరించారు. ఈ సందర్భంగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

సమాజంలో మహిళలు సగభాగంగా నిలబడి ప్రతి రంగంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తమ జీవితాలపై మహిళలు స్వయంగా నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగడమే నిజమైన మహిళా సాధికారిత అని పేర్కొన్నారు. మహిళలు ఎన్నుకున్న రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మహిళల సాధికారత కోసం గతంలో ఎన్టీఆర్ పాలనలో సమాన హక్కులు కల్పించారని, అనంతరం చంద్రబాబు నాయుడు పాలనలో డ్వాక్రా గ్రూపుల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తుచేశారు. మహిళల అభివృద్ధి సమాజ అభివృద్ధికి కీలకమని తెలిపారు. కార్యక్రమంలో సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.వి.ఎస్. కుమార్, జూనియర్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. పద్మజా, డా. పాటిబండ్ల అనీల, డా. ఐనపురి ఇషాంత్, డా. డి. శ్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో యూరాలజీ విభాగం అందుబాటులోకి..



**కావలి, మార్చి 07, వుదయం న్యూస్:** కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నందు యూరాలజీ విభాగం ప్రారంభం చేసినట్లు డాక్టర్ రామస్వామి తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో డాక్టర్ రాశి వీరయ్య గౌడ్ యూరాలజిస్ట్ (కిడ్నీ వ్యాధి నిపుణులు )మాట్లాడుతూ కిడ్నీలో రాళ్లు మూత్రపిండాల రాళ్లు, పురుషులలో సెక్సువల్ రిలేటెడ్, మూత్రంలో రక్తము పురుష జనన సంబంధిత వ్యాధులకు మంచి వైద్యం అందించబడునని తెలిపారు. అంతేకాకుండా వీర్యనాళాలు బ్లాక్ అవ్వడం, మూత్రం ఆపుకోలేకపోవడం, బరువులు ఎత్తినప్పుడు మూత్రం రావడం, మూత్రం నిలిచిపోయి కిడ్నీ ఉబ్బడం వంటి సమస్యలకు అద్భుతమైన వైద్యం అందించబడునని తెలిపారు. కావలి పట్టణంలో మొట్టమొదటిసారిగా లేజర్ ట్రీట్మెంట్ కిడ్నీకి సంబంధించి కోతలేని ఆపరేషన్లు చేయబడునని తెలియజేశారు. ఈ అవకాశాన్ని కావలి ప్రాంత ప్రజలు మరియు చుట్టుపక్కల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.



## నీతి నిజాయితీకి,అభివృద్ధికి మారుపేరు తుమ్మల

### జిల్లా కాంగ్రెస్ కమిటీ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి

**ఖమ్మం వుదయం బ్యూరో మార్చి 7** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అవాకులు చెవాకులు మానుకోవాలని హితవు పలికారు.బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, పువ్వాడ అజయ్ కుమార్ భూదాన్ పేదలను కల్లబొల్లి కబుర్లతో మభ్యపెడుతున్నారని ఈ భూములపై గత ప్రభుత్వ హయాంలో కోర్ట్ లో వేశారని అట్టి తీర్పు ఈనాటికి వెలువడిందని, మాజి మంత్రి పువ్వాడ పది సంవత్సరాలు కళ్ళు మూకొన్నావా,భూదాన్ పేదల దగ్గర గడ్డలలగా మారి వారిని మభ్యపెట్టి వారి దగ్గర డబ్బులు పోగుచేసుకొన్నారని,ఇకనైనా అనవసర ఆరోపణలు మాని అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

అదే విధంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నాలుగు దశాబ్దాల చరిత్ర గల నీతి నిజాయితీకి జిల్లా అభివృద్ధికి ఏ విధంగా పాటుపడ్డారో జిల్లా ప్రజలందరికీ తెలుసని, తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజక వర్గంలో గెలిచినప్పటి నుండి నియోజకవర్గం దినదినాభివృద్ధికి అహర్నిశలు పాటు పడుతున్నారన్నారు. అటువంటి వారిపై నిందలు వేయటం ఆకాశంపై ఉమ్మి వేసిన చందంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో వీరితో పాటు నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కల్వకుంట్ల గోపాల్, కన్నం వైష్ణవిప్రసన్న కృష్ణ పాల్గొన్నారు.



## యథేచ్ఛగా చికెన్ వ్యర్థాల అక్రమ రవాణా

**ఆత్మకూరు రూరల్ సంగం (దయం ప్రతినిధి )మార్చి 7వ తేదీ** సంగం మండలంలో చికెన్ పెద్దల అక్రమ రవాణా ఏదేచిగా సాగుతుంది. ఎక్కడికి అక్కడ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న కొందరు చాపల గుంటల యజమానులు కళ్ళు కప్పి వాటిని సరఫరా చేస్తున్నారు. శుక్రవారం చికెన్ వ్యర్థాలను తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకొని గుంత తీసి ఆ చికెన్ వ్యర్థాలను పూడ్చి పెట్టడం జరిగింది. చికెన్ చికెన్ వేద్దాలతో పెరిగిన చేపలను తింటే మనుషులకు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని పోలీసులు తెలియజేశారు. ఈ విషయంపై ఇప్పటికైనా చాపలగుంటలో యజమానులు ఈ యొక్క చికెన చాపల గుంటలకు వేయడం మానేస్తే మానవ సమాజానికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని అలా కాకుండా అదేవిధంగా చికెన్ వ్యర్థాలు చాపల గుంటలకు వేస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని పోలీసు వారు చెప్పడం జరిగింది.



## ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం

**చందూరు, మార్చి 07 (వుదయం విలేఖరి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని చందూరు మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డా. ఎం. రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో వైద్యులు ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేసి తగిన వైద్య సలహాలు ఇచ్చారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కటకం రమేష్,డా. ఎం. రాజు,డా. సంధ్యా బ్లెస్సీ, సూపర్వైజర్ విజయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తాడ్వాయి–నేలమర్రి డబుల్ రోడ్డు విస్తరణకు రూ.24 కోట్లు

**కోదాడ:మార్చి 7(వుదయం)** NH–9 నుండి నేలమర్రి వరకు డబుల్ రోడ్డు విస్తరణ పనులకు రూ.24 కోట్లు మంజూరు చేయడం హర్షణీయమని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తక్కెలపాటి సాయి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు.ఈ రహదారి అభివృద్ధితో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించడం వల్ల తాడ్వాయి, వెంకట్రామపురం, నేలమర్రి ప్రాంతాల మధ్య రాకపోకలు సులభమవడంతో పాటు ప్రమాదాలు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రహదారి విస్తరణకు సహకరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి వారు చేస్తున్న కృషికి ప్రజలు రుణపడి ఉంటారని సాయి అన్నారు.

## ఘనంగా విద్యార్థుల వీడ్కోలు సమావేశం



**ఖమ్మం వుదయం బ్యూరో రూరల్,మార్చి 07** ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయులు ఆమంచి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రూరల్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి జగదీష్,సర్పంచ్ బండి సతీష్,ఉప సర్పంచ్ షేక్ దావూద్,మాజీ ఏఏపిసి చైర్మన్ పప్పుల విజయ,మాజీ ఎస్ ఎం సి చైర్మన్ పప్పుల రమణ,మాజీ జెడ్పీటీసీ పెరుమాళ్లపల్లి మోహనరావు లు మాట్లాడుతూ...విద్యార్థులకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలు ప్రతి సంవత్సరం కల్పిస్తున్నామని,గత ఏడాది 10వ తరగతి లో 100శాతం ఉత్తీర్ణత సాధించామని వారందరికీ ఇచ్చిన మాట ప్రకారం ప్రోత్సాహకాలను,నగదు బహుమతులను అందజేశామని, ఈ సంవత్సరం కూడా మంచిగా చదువుకొని గ్రామానికి,గురువులకు,తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పప్పుల రమాదేవి రిటైర్డ్ ఉద్యోగి ప్రతి సంవత్సరంలానే ఈసారి కూడా విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ లు ,పెన్నులు అందించారు.గతేడాది ఉత్తీర్ణత సాధించిన మొదటి,రెండవ,మూడవ స్థానంలోని విద్యార్థులకు మాజీ జెడ్పీటీసీ మోహనరావు 3వేల 500 నగదును అందజేశారు.2వ వార్డు సభ్యులు తంగెళ్లపల్లి నారాయణమ్మ విద్యార్థులకు కంపాస్ బాక్స్, స్కేల్స్,పెన్సిల్స్ అందజేశారు. అలాగే కొత్తగా ఎన్నికైన ఏఏ పిసి చైర్మన్ రమాదేవి కి స్వాగతం పలుకుతూ మాజీ చైర్మన్ విజయకు వీడ్కోలు సన్మానం చేసిన అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగులమీరా, సీనియర్ జర్నలిస్ట్ వేణుగోపాల్, రిటైర్డ్ ఆర్.ఐ. కనకయ్య,ఉపాధ్యాయులు సతీష్,పార్వతి,కమల,వార్డు సభ్యులు కందుల భాస్కర్,గుండె తిరపయ్య, మోత్కురి లక్ష్మయ్య,విద్యార్థిని,విద్యార్థులు,ఆఫిస్ సబార్డినేట్ రఫీ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న సురేఖ



**కావలి, మార్చి 07, వుదయం న్యూస్:** గృహిణిగా ఉంటూ తనకున్న లక్ష్యసాధనే ధ్యేయంగా రక్తదానం చేయుటలో చురుకైన పాత్ర పోషిస్తున్న ఇంటూరి సురేఖ దాతృత్వం గొప్పది. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా ఇంటూరి సురేఖ కావలి ప్రభుత్వ వైద్యశాలలో ఉన్నటువంటి బ్లడ్ బ్యాంక్ కేంద్రంలో రక్త దానం చేశారు. నెల్లూరు జిల్లా కావలి నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వీ సేవ ఫౌండేషన్ సహకారంతో ఉమెన్స్ డే సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ మాజీ పిసిసి మెంబర్ ఇంటూరు శ్రీహరి సతీమణి ఇంటూరి సురేఖ పలు మరులు బ్లడ్ డొనేట్ చేయడం జరిగినది. సందర్భంగా డా.ఆర్.వి హరిత కూడా బ్లడ్ డొనేట్ చేశారు. రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలవ డం మాకెంతో సంతోషంగా ఉందని కుమారు డు ఇంటూరి వెంకట వికాష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉషా బాల, డాక్టర్ ప్రమీల, డాక్టర్ విజయ వాణి బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఇంచార్జ్, తదితర వైద్యులు, మీసేవ ఫౌండేషన్ బ్లడ్ మోటివర్ వినయ్ కుమార్, బ్లడ్ వాలంటీర్ అనిత, బ్లడ్ వాలంటీర్ ప్రవళిక, బ్లడ్ వాలంటీర్ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.




## మహిళాసాధికారత దిశగా సమాజం ముందుకు

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వక్తల పిలుపు

**కావలి, మార్చి 07, వుదయం న్యూస్:** కావలి ఉమన్ ఫోర్స్, కలయిక విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ' పురస్కరించుకుని కలయిక విజ్ఞాన కేంద్రం లో " నేటి సమాజంలో మహిళా సాధికారత " అనే అంశంపై చర్చా వేదిక, విజయవంతంగా జరిగింది. చర్చకు రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ , కలయిక విజ్ఞానకేంద్ర నిర్వాహక కమిటీ సభ్యులు అయిన బి . చంద్రశేఖర్ సంధానకర్తగా వ్యవహరించారు. అనాదిగా వస్తున్న పురుషాధిక్యత తగ్గుతున్నా, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ తమ శక్తియుక్తులను నిరూపించుకుంటున్నా, ఇంకా సాధికారత సాధించడం లో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం అంత తృప్తికరంగా లేదని వక్తలు అభిప్రాయపడ్డారు. చర్చా వేదిక కు ముందు , పాఠశాల స్థాయిలో, 'ఓపెన్ టూ ఆల్ ' విభాగాల్లో ' ఉపన్యాసపోటీలు నిర్వహించడం జరిగింది. న్యాయనిర్ణేతగా సెయింట్ ఆన్స్ స్కూల్ రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ దోరతి వ్యవహరించారు. ప్రతి విభాగంలో బాలురు – బాలికలకు, స్త్రీలు – పురుషులకు విడివిడిగా బహుమతులు అందజేశారు. స్త్రీల విభాగంలో రాజ్యలక్ష్మి సరోజని, చంద్రిక లకు, పురుషుల విభాగంలో దిలీప్ రాయపాటి, ఆంజనేయులకు వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో అధ్యక్షత వహించిన కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్, సి . శారద మాట్లాడుతూ, మొదటి మహిళాదినోత్సవం 1908 లో స్థానిక మహిళల హక్కుల సాధన కోసం జరిగిన పోరాట ఫలితంగా జరిగిందని అప్పటి నుండి ప్రతి ఏటా మార్చ్ నెల 8 వ తేదీన మహిళాదినోత్సవం జరుపుకుంటున్న మహిళలకు మహిళా సంఘాలకు అభినందనలు తెలియజేశారు. ఎల్డర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు దుగ్గిశెట్టి బాలయ్య , కలయిక విజ్ఞాన కేంద్రం నిర్వాహక కమిటీ సభ్యురాలు , ఎల్డర్స్ క్లబ్ అధ్యక్షులు పార్వతీశంకర్ , 'కలయిక ' కన్వీనర్లు జి.రాంప్రసాద్ , జి . లావణ్య సభలో ప్రసంగించారు. సభానంతరం సి. శారద, డి . బాలయ్య, బి . చంద్రశేఖర్ , లావణ్య రాం ప్రసాద్ దంపతులను వారి సేవలను గుర్తించి, జమయతే ఇస్లామి ఈ హింద్ మహిళా విభాగం ప్రతినిధులు , ఫాతిమా, నూర్జహాన్ మరియు ఇతర సభ్యులు, కలయిక నిర్వాహక బృందం ఘనంగా సత్కరించారు. కలయిక విజ్ఞానకేంద్రం తరచూ ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ కావలిలో ప్రజలను ఒకచోటికి చేర్చాలని సభికులు లలిత, కవిత, రజనీకాంత్, దస్తగిరి, కోరారు.